ప్రజాశక్తి
శుక్రవారం 10 మే 2024 పేజీలు 8

విజయనగరం

పార్వతీపురం మన్యం

వలస ఓటర్లకు గాలం

'అన్నా.. బాగున్నారా.. ఈ నెల 13వ తేదీన ఎలక్షన్లు ఉన్నాయి... గుర్తుంది కదా..? తప్పకుండా అందరూ రావాలి.. వదినను కూడా తీసుకుని రండి. అందరూ మనపార్టీకే ఓటు వేయాలి. మనోళ్లను గెలిపించుకోవాలి. ఎంత పని ఉన్నా కొంచెం పక్కన పెట్టుకుని ముందే రావాలి. ప్రయాణ ఖర్చులు మేమే భరిస్తాం. ఇంతకీ.. నీది ఫోన్ పేనా..? గూగుల్ పేనా..? అన్న..' అంటూ జిల్లాలోని అన్ని నియోజవకవర్గాల్లోనూ వైసిపి, టిడిపి అభ్యర్థులు ఓటర్లకు గాలం వేస్తున్నారు. సాధారణ ఎన్నికల్లో అభ్యర్థుల మధ్య హోరాహోరీ పోరు జరుగుతున్న నేపథ్యంలో ప్రతి ఓటూ కీలకంగా మారుతోంది. ఎన్నికల నోటిఫికేషన్ వచ్చిన వెంటనే అభ్యర్థులు ఓటర్ల జాబితాలో పేర్లను జల్లెడ పట్టారు. ఇక్కడి నుంచి ఉపాధి కోసం ఇతర ప్రాంతాలకు వెళ్లిన ఓటర్లు ఏ ఊర్లో ఉన్నారో ఆరా తీశారు. వారి ఫోన్ నెంబర్లు సేకరించి వారి వద్ద ఉంచుకున్నారు.

- ఫోన్ పే ద్వారా రాకపోకలకు ఛార్జీలు
- ఓటర్లను ప్రసన్నం చేసుకుంటున్న పార్టీలు

ప్రజాశక్తి - విజయనగరం టౌన్

పోలింగ్ సమయం దగ్గర పడుతున్న నేపథ్యంలో వారందరికీ ఫోన్లు చేసి తమకే ఓటు వేయాలని అభ్యర్థిస్తున్నారు. విశాఖలో ఉంటున్న వారితో గజపతినగరం, విజయనగరం, ఎస్.కోట అభ్యర్థులు ఆత్మీయ సమావేశాలు కూడా నిర్వహించారు. ఏనాడూ పలకరించని వీరు ఓటర్లను మచ్చిక చేసుకునేందుకు రెండు పూటలా వారికి ఫోన్లు చేసి పలుకరిస్తున్నారు.

రవాణా సౌకర్యం కల్పిస్తున్న నేతలు

సుదూర ప్రాంతాల్లో ఉంటున్న ఓటర్లను రప్పించేందుకు కొంతమంది అభ్యర్థులు రవాణా సౌకర్యం ఏర్పాటు చేస్తున్నారు. విశాఖ, విజయవాడలో ఉంటున్న వారికి ప్రైవేటు బస్సులు, కార్లు ఏర్పాటు చేస్తున్నారు. హైదరాబాద్, తిరుపతి, కోల్‌కత్తా, చెన్నై ప్రాంతాల్లో ఉన్న వారికి రైల్వే ఛార్జీలను ముందుగానే ఫోన్‌పే ద్వారా పంపుతున్నారు. బయట ప్రాంతంలో ఓటర్లను గుర్తించి అనుచరులు ద్వారా రప్పించేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు.

ఓటరు లిస్టును జల్లెడ పడుతున్న నేతలు

విజయనగరం నియోజకవర్గంలో నేతలు విస్తృత ప్రచారాలు చేపడుతూనే బయట ప్రాంతాల్లో ఉంటున్న వారి వివరాలను జల్లెడ పట్టి ప్రత్యేక టీంలు ఏర్పాటు చేసి వారిని రప్పించేందుకు చర్యలు చేపడుతున్నారు. విజయనగరం మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన అనేక కుటుంబాలు ఇతర ప్రాంతాల్లో ఉన్నాయి. నియోజకవర్గంలో 2,52,000 పైగా ఓటర్లు ఉన్నారు. వీరిలో సుమారు 5 వేలు నుంచి 10 వేలు వరకు విద్య, ఉద్యోగం ఉపాధి వ్యాపారం నిమిత్తం వివిధ ప్రాంతాల్లో ఉంటున్నారు. వారి ఓట్ల కోసం నాయకుల గురి పెట్టినట్లు తెలుస్తోంది. గెలుపే లక్ష్యంగా ఉన్న ఏ అవకాశాన్ని వదులు కోవడం లేదు.

గజపతినగరం : నియోజకవర్గంలో 2లక్షల 5041 మంది ఓటర్లు ఉన్నారు. వీరిలో సుమారు 30వేల మంది వలస ఓటర్లు ఉన్నారు. టిడిపి, వైసిపి అభ్యర్థులు వారితో సమావేశాలు (మిగతా..3లో)

ఈదురుగాలులతో భారీవర్షం

ప్రజాశక్తి-బొబ్బిలి, కొత్తవలస, వేపాడ, మక్కువ

జిల్లాలోని పలు మండలాల్లో గురువారం సాయంత్రం ఈదురుగాలులతో కూడిన వర్షం కురిసింది. ఉదయం నుంచి ఎండ, ఉక్కపోతతో అల్లాడిన ప్రజలు వర్షంతో కాస్తా సేద తీరారు. సాయంత్రం 5గంటల తరువాత వాతావరణం ఒక్కసారిగా మారిపోయి వర్షం కురిసింది.

బొబ్బిలి : పట్టణం, గ్రామీణ ప్రాంతాల్లో గాలివాన బీభత్సం సృష్టించింది. గాలులతో మామిడి కాయలు నేలరాలాయి. దీంతో రైతులు తీవ్రంగా నష్టపోయారు. వర్షంతో చెరకు, మొక్కజొన్న, కూరగాయల సాగుకు అనుకూలంగా ఉంటుందని రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

వేపాడ : మండలంలో కుండపోత వర్షం కురిసింది. వర్షంతో చెరువుల్లో నీరు చేరడం కాకుండా పశువుల మేతలకు అనుకూలంగా ఉంటుందని, నువ్వు పంటకు నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని రైతులు చెబుతున్నారు.

కొత్తవలస : మండలంలో గురువారం సాయంత్రం మోస్తారు వర్షం కురిసింది. సుమారు గంట పాటు ఏకధాటిగా వర్షం కురవడంతో ప్రజలు, రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

ఈదురుగాలులతో వర్షం

మక్కువ మండలంలోని ఈదురుగాలులతో కూడిన భారీ వర్షం కురిసింది. ఈదురుగాలులతో మార్కొండ పుట్టి పంచాయతీ పరిధిలోని పలు గ్రామాల్లో అరటిపంటకు నష్టం వాటిల్లింది. చేతికి వచ్చే పంట నేలకొరగడంతో రైతులు లబోదిబో అంటున్నారు.

వీరఘట్టం : మండలంలో గురువారం సాయంత్రం వర్షం కురిసింది. ఉదయం నుంచి ఎండ తీవ్రత కు అల్లాడిపోతున్న తరుణంలో ఒక్కసారి ఆకాశంలో మబ్బులు ఏర్పడి ఉరుములు, మెరుపులతో వర్షం కురిసింది. దీంతో రహదారిపై వర్షం నీరు నిల్వ ఉండడంతో (మిగతా..2లో)

బొబ్బిలిలో కురుస్తున్న వర్షం

ఉపాధి కూలీలతో మాట్లాడుతున్న సిపిఎం సీనియర్ నాయకులు ఎం.కృష్ణమూర్తి

అమలుకాని హామీలిచ్చే పార్టీలను నమ్మొద్దు

సిపిఎం నాయకులు మర్రాపు సూర్యనారాయణ

ప్రజాశక్తి -జియ్యమ్మవలస

అమలు కాని హామీలిచ్చే పార్టీలను నమ్మొద్దని, ప్రజల బాగుకోసం నిరంతరం పోరాడే సిపిఎం అభ్యర్థులను గెలిపించాలని సిపిఎం నాయకులు మర్రాపు సూర్యనారాయణ కోరారు. కురుపాం నియోజకవర్గ సిపిఎం ఎమ్మెల్యే అభ్యర్థి మండంగి రమణ, అరకు పార్లమెంటు నియోజకవర్గ అభ్యర్థి పి.అప్పలనరసకు సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపై తమ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని కోరుతూ మండలంలోని బీజేపురం, గెడ్డతిరువాడ, ఇటిక కుందరతిరువాడ, కుదమ గ్రామాల్లో ఎన్నికల ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆచరణకు నోచుకోని హామీలతో ప్రజలను మభ్యపెట్టడం బాబుకు కొత్తేమీ కాదన్నారు. .రైతు సమస్యలను ఏ ప్రభుత్వం పట్టించుకునే పరిస్థితిలో (మిగతా..3లో)

అక్రమార్కులను సాగనంపండి

- బాదుడు లేని సంక్షేమాన్ని అందిస్తా..
- గుమ్మడిగెడ్డ, పూర్ణ పాడు వంతెన పూర్తి చేస్తాం
- తోటపల్లి కుడి కాలువ నిర్మాణానికి నిధులిస్తా
- టిడిపి అధినేత చంద్రబాబు మరోసారి హామీ

ప్రజాశక్తి - కురుపాం/చీపురుపల్లి

కురుపాం, చీపురుపల్లి నియోజక వర్గాల్లో అక్రమాలకు పాల్పడిన వైసిపి అభ్యర్థులను ఇంటికి సాగనంపాలని టిడిపి అధినేత చంద్రబాబునాయుడు అన్నారు. అధికారంలోకి వస్తే బాదుడు లేని సంక్షేమాన్ని అందిస్తానని తెలిపారు. ఏజెన్సీలోని గుమ్మడిగెడ్డ రిజర్వాయర్, పూర్ణపాడు-లాబేసు వంతెన పూర్తి చేస్తామని మరోసారి హామీ ఇచ్చారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం కురుపాంలోని రావాడ జంక్షన్ వద్ద, చీపురుపల్లి జంక్షన్‌లో జరిగిన సభల్లో చంద్రబాబు ప్రసంగించారు. అధికారంలోకి వచ్చిన వెంటనే తోటపల్లి కుడి కాలువకు రూ.45కోట్లు నిధులు మంజూరు చేసి కొమరాడ, జియ్యమ్మ వలస, గరుగుబిల్లి మండలాలకు వేల ఎకరాల సాగుభూమికి నీరు అందిస్తామని చెప్పారు. టిడిపి ప్రభుత్వ హయాంలో గిరిజనులకు 60 శాతం సబ్సిడీతో ట్రైకార్ రుణాలు ఇచ్చామని, గిరిజన ప్రజల కోసం 16 సంక్షేమ పథకాలు తీసుకొచ్చామని చెప్పారు. ఈ పథకాలన్నీ జగన్ రెడ్డి తీసేసి గిరిజనులకు అన్యాయం చేశాడని, నవరత్నాల పేరుతో నవ మోసాలకు గురి చేశారని విమర్శించారు. నిరుద్యోగ యువతకు జాబ్ కార్డు విడుదల చేస్తానని హామీ ఇచ్చి జాబు కార్డును మరిచిన ఘనత జగన్ దేనని విమర్శించారు. ఇటువంటి వైసిపి ప్రభుత్వానికి ఇంటికి సాగింపడానికి ప్రజలందరూ సిద్ధంగా ఉండాలని అన్నారు. ఈ ప్రాంతంలో దీర్ఘకాలికంగా ఉన్న ఏనుగుల సమస్యలు పరిష్కరిస్తామని, గిరిజనుల కోసం అల్లూరి సీతారామరాజు పేరుతో ప్రత్యేక మ్యూజియం నిర్మిస్తామని హామీ ఇచ్చారు.

విజయసాయిరెడ్డి ఉత్తరాంధ్రలో ఉన్న వైజాగ్‌ను దోచేస్తుంటే బొత్స సత్యన్నారాయణ ఎందుకు అడగలేదని చంద్రబాబు ప్రశ్నించారు. బొత్స సత్యనారాయణ (మిగతా..2లో)

చీపురుపల్లి సభలో మాట్లాడుతున్న టిడిపి అధినేత చంద్రబాబు

పొల్లంకిలో ప్రచారం చేస్తున్న టిడిపి అభ్యర్థి శ్రీనివాస్

ఒక్కసారి అవకాశమివ్వండి : శ్రీనివాస్

ప్రజాశక్తి- గంట్యాడ

మండలంలోని చిన్నవసంత, పొల్లంకి గ్రామాలలో టిడిపి కూటమి ఎమ్మెల్యే కొండపల్లి శ్రీనివాస్ గురువారం ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ చంద్రబాబు ప్రకటించిన సూపర్ సిక్స్ హామీలను ప్రజలకు వివరించారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే కూటమి విజయం సాధించాలన్నారు. సార్వత్రిక ఎన్నికల్లో తనకు ఎమ్మెల్యేగా, ఎమ్‌పిగా కలిశెట్టి అప్పలనాయుడును సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు కొండపల్లి భాస్కర్ నాయుడు, అల్లు విజయ్, ఎయిమ్ నాయుడు, పాసల కృష్ణ, రొంగళి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.
దత్తిరాజేరు: మండలంలోని కె.కొత్తవలస, కె.కృష్ణాపురం, పెదకాద, దత్తి గ్రామాల్లో టిడిపి కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి కొండపల్లి శ్రీనివాస్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు చప్ప చంద్రశేఖర్, మరడ రాము పాల్గొన్నారు.

ఎం.గుమడాంలో ప్రచారం చేస్తున్న అప్పలనర్సయ్య

మోసాల మేనిఫెస్టోను నమ్మొద్దు

ప్రజాశక్తి - గజపతినగరం

టిడిపి మోసాల మేనిఫెస్టో వద్దు, సంక్షేమ పాలన అందిస్తున్న వైసిపికే తమ మీ ఓటును గుద్దాలని ఎమ్మెల్యే బొత్స అప్పల నరసయ్య అన్నారు. గురువారం మండలంలోని ఎం.గుమడాంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పార్టీలకు, కులమతాలకు అతీతంగా సంక్షేమం అందించామని, మరోసారి తమకు అవకాశం ఇవ్వాలని కోరారు. ఈ సంక్షేమ అభివృద్ధి పాలన కొనసాగాలంటే తమ అమూల్యమైన రెండు ఓట్లను ఫ్యాన్ గుర్తుపై వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కోలగట్లకు మద్దతుగా భారీ ర్యాలీ

ప్రజాశక్తి - విజయనగరంటౌన్

నగరంలో వైసిపి అభ్యర్థి, స్థానిక ఎమ్మెల్యే కోలగట్ల వీరభద్రస్వామి గురువారం భారీ ర్యాలీ చేపట్టారు. సిఎంఆర్ జంక్షన్ వద్ద ప్రారంభమైన మూడులంతర్లు మీదుగా కోట వరకు చేరింది. పార్లమెంట్ అభ్యర్థి బెల్లాన చంద్రశేఖర్, మేయర్ విజయలక్ష్మితో కలిసి నిర్వహించారు. కోట వద్దకు వచ్చిన చేరుకున్న ర్యాలీని ఉద్దేశించి నియోజకవర్గం అభ్యర్థి, డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి మాట్లాడుతూ పైడితల్లమ్మ, వరుణుడి ఆశీస్సులతో ఎన్నికలలో గెలవబోతున్నామని ధీమా వ్యక్తం చేశారు. ఈనెల 13న జరుగు పోలింగ్‌లో తమను అఖండ మెజార్టీ గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్లు కోలగట్ల శ్రావణి, ముచ్చు లయా యాదవ్, ఎయంసి చైర్మన్ శశి భార్గవి, వైసిపి నగర అధ్యక్షులు ఆసపు వేణు, ఫ్లోర్ లీడర్ ఎస్ వి వి రాజేష్, ఈశ్వర్ కౌశిక్, మండల పార్టీ అధ్యక్షులు నడిపేన శ్రీనివాసరావు, కోలగట్ల కుమార్తె, అల్లుడు సంధ్య, డాక్టర్ నాగాభిషేక్, కార్పొరేటర్లు, సర్పంచులు, వైసిపి నాయకులు, మహిళలు,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

భారీ ర్యాలీలో పాల్గొన్న యువత

పక్కాగా బందోబస్తు

- ఎన్నికల నేపథ్యంలో నేరుగాళ్ల వివరాలు సేకరణ
- 3 వేల మందిపై బైండోవర్ కేసులు నమోదు
- 22 సమస్యాత్మక గ్రామాల గుర్తింపు
- ఇప్పటికే గ్రామాల్లో కవాతుల నిర్వహణ

ప్రజాశక్తి- చీపురుపల్లి

ఎన్నికల షెడ్యూల్ ఎప్పుడు విడుదలైనా బందోబస్తు నిర్వహించేందుకు పోలీస్ శాఖ సిద్ధంగా ఉంటుంది. ఎన్నికల వేల ఎటువంటి అసాంఘిక సంఘటనలూ జరగకుండా ఉండేందుకు అన్ని చర్యలు తీసుకుంటాం. అందులో భాగంగానే చీపురుపల్లి సర్కిల్‌లో ఉన్న చీపురుపల్లి, గరివిడి, గుర్ల, బుదరాయవలస పోలీస్‌స్టేషన్ పరిధిలోని నేరస్తుల వివరాలు, సమస్యాత్మక గ్రామాలు, పాత నేరస్తులపై బైండోవర్ కేసులు, అక్రమంగా మద్యం, డబ్బు సరఫరా కాకుండా చెక్‌పోస్టుల నిర్వహణ వంటివి ఏర్పాటు చేశాం. టెక్నాలజీని కూడా ఈ ఎన్నికలలో వినియోగిస్తున్నామని చీపురుపల్లి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ సిహెచ్ షన్ముఖరావు తెలిపారు. మరిన్ని వివరాలు ఆయన మాటల్లోనే..

ఇది వరకు ఎన్నికల సమయంలో మండలాల వారీగా నేరాల వివరాలు సేకరించే పరిస్థితి ఉండేద. ఇప్పుడు పోలింగ్ స్టేషన్ వారీగా నేరాలు, నేరగాళ్ల వివరాలు సేకరిస్తున్నాం. గడచిన ఐదేళ్లలో ఆయా పోలింగ్ స్టేషన్ పరిధిలో జరిగిన నేరాలు ఎలా ఉన్నాయి. శాంతి భద్రతలు ఎలా ఉన్నాయి, అనే అంశాలను పరిగణనలోనికి తీసుకున్నాం. ఈ క్రమంలో సమస్యాత్మక, అతి సమస్యాత్మక గ్రామాలను గుర్తించాం. ఎన్నికల కమిషన్‌తో పాటు మాపై అధికారులు ఇచ్చిన మార్గదర్శకాల ప్రకారం అన్ని ఏర్పాట్లూ చేసుకున్నాం.

22 సమస్యాత్మక గ్రామాలు

నియోజకవర్గంలో 22 సమస్యాత్మక గ్రామాలను గుర్తించాం. చీపురుపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో రావివలస, జి.అగ్రహారం, పుర్రాయవలస, బెవరపేటతో పాటు చీపురుపల్లిలో నాలుగు పోలింగ్ స్టేసన్లను సమస్యా త్మకంగా గురించాం. గరివిడి పోలీస్‌స్టేషన్ పరిధిలో కె.పాలవలస, బిజెపాలేం, వెదుళ్లవలస, కాపుశంభాం, గుర్ల పోలీస్‌స్టేషన్ పరిధిలో నాగళ్లవలస, గుజ్జింగవలస, జమ్ము, చింతలపేట, బుదరాయవలస పోలీస్‌స్టేషన్ పరిధిలో ఉత్తరావిల్లి, బైరిపురం, గరుగుబిల్లి, బుదరాయవలస, గర్భాం గ్రామాలున్నాయి. ఇప్పటికే సమస్యాత్మక గ్రామాలతో పాటు చీపురుపల్లిలో కూడా కేంద్ర బలగాలు, స్థానిక పోలీసులతో కవాతులు కూడా నిర్వహించాం.

3వేల బైండోవర్ కేసులు నమోదు

గతంలో నేరాలకు పాల్పడిన వారిపై ఇప్పటికే బైండోవర్ కేసులు పెట్టాం. ఈక్రమంలో నియోజకవర్గంలో ఉన్న నాలుగు పోలిస్ స్టేషన్ల పరిధిలో సుమారు 3వేల మంది మందిపై బైండోవర్ కేసులు నమోదు చేశాం. పోలింగ్ స్టేషన్‌ల వారీగా చూసుకుంటే చీపురుపల్లిలో 680 మంది, గరివిడి 688, గుర్ల 801, బుదరాయవలస పోలీస్ స్టేషన్ పరిధిలో 752 మందిపై బైండోవర్ కేసులు నమోదు చేసాం. బైండోవర్ కేసులలో ఉన్నవారు ఎన్నికల వేల ఏవైనా అసాంఘిక చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటాం. ఇప్పటికే వారి వద్ద నుండి లక్ష రూపాయలు పూచీ కత్తు కూడా తీసుకున్నాం.

అక్రమ మద్యం, మనీ సరఫరాపై నిఘా

ఎన్నికల వేల ఇతర ప్రాంతాల నుండి నియోజకవర్గానికి అక్రమంగా మద్యంగాని, డబ్బు గానీ సరఫరా చేస్తే ఎక్కడికక్కడ చెక్‌పోస్టులు ద్వారా చెక్ చేసి చర్యలు తీసుకుంటున్నామని సిఐ తెలిపారు. ఈ సారి ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ ప్రశాంత వాతావరణలో ఓటు వేసేలా తమ పరంగా చర్యలు చేపట్టామని ఆయన స్పష్టం చేశారు.

అక్రమార్కులను సాగనంపండి

(మొదటిపేజీ తరువాయి)

జిల్లాకు ఏం ఉద్ధరించారో చెప్పాలన్నారు. విజయనగరం జిల్లాలో బొత్స కుటుంబీకులే ఎంఎల్‌ఏలుగా, ఎంపిలుగా ఉండాలా? వేరే వారు ఉండకూడదా అని చంద్రబాబు ప్రశ్నించారు. ఉత్తరాంధ్రలో వెనుకబడిన నాయకుల పెత్తనం ఉండాలి తప్ప విజయసాయిరెడ్డి, వైవి సుబ్బారెడ్డి పెత్తనం ఏమిటని అన్నారు. 'నరేంద్రమోడీ అవినీతిపరుడని బొత్స అంటున్నారు.. ధైర్యం ఉంటే జగన్‌మోహన్‌రెడ్డిని నరేంద్రమోడీపై మాట్లాడమనండి.. అప్పుడు జగన్‌మోహన్‌రెడ్డి కథేమిటో తేలుతుంది' అని చంద్రబాబు అన్నారు. ప్రజల జీవితాలు మార్చేందుకు సూపర్ సిక్స్ పథకాలను తీసుకొచ్చానని చెప్పారు.

ఇసుక దోపిడీతోపాటు అన్నింటిలో కూడా దోపిడీకి పాల్పడిన కురుపాం ఎమ్మెల్యే పుష్పశ్రీవాణిని ఇంటికి సాగనంపి జగదీశ్వరిని గెలిపించాలని కోరారు. అనంతరం జగనన్న భూ హక్కు పథకం కాగితాల్ని చింపివేసి ల్యాండ్ టైట్టింగ్ యాక్టు కాపీని దగ్ధం చేశారు. కార్యక్రమంలో అరకు పార్లమెంట్ బిజెపి అభ్యర్థి కొత్తపల్లి గీత, టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి జగదీశ్వరి, మాజీ మంత్రి కిడారి శ్రావణ్, టిడిపి రాష్ట్ర కార్యదర్శి వైరచర్ల వీరేష్ చంద్రదేవ్, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దత్తి లక్షణరావు, జనసేన నియోజకవర్గ ఇన్చార్జి కద్రక మల్లేశ్వరరావు, టిడిపి నాయకులు కోలా రంజిత్ కుమార్, డొంకాడ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు. చీపురుపల్లి సభలో అభ్యర్థి కిమిడి కళావెంకటరావు, విజయనగరంఎంపి అభ్యర్థి కలిశెట్టి అప్పలనాయుడు, జిల్లా అధ్యక్షులు కిమిడి నాగార్జున, గద్దే బాబూరావు, కె.త్రిమూర్తుల రాజుతో పాటు జనసేన నాయకులు కోట్ల కృష్ణ, విసినిగిరి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

మక్కువ : మార్కొండపుట్టిలో నేలకొరిగిన అరటితోట

ఈదురుగాలులతో భారీ వర్షం

(మొదటిపేజీ తరువాయి)

వాహనదారులు, పాదచారులు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులకు గురి అయ్యారు.

చిన్నరాయుడుపేట వద్ద ట్రాఫిక్ జామ్

సీతానగరం : మండలంలోని చిన్నరాయుడుపేట వద్ద గురువారం సాయంత్రం కురిసిన వర్షం గాలుల కారణంగా జాతీయ రహదారిపై చెట్టు అడ్డంగా పడడతో ట్రాఫిక్‌కు అంతరాయం కలిగింది. దీంతో వెంటనే పోలీసులు కలుగజేసుకొని అడ్డంగా ఉన్న చెట్టును తొలగించి ట్రాఫిక్‌ను క్లియర్ చేశారు. దీంతో ప్రయాణికులు ఊపిరిపీల్చుకున్నారు.

ఇవిఎంల పంపిణీకి ఏర్పాట్లు

ప్రజాశక్తి- సాలూరు

ఈనెల 13న పోలింగ్‌కి సంబంధించిన ఇవిఎంలను పంపిణీ చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు. గురువారం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఆర్వో విష్ణు చరణ్ దీనికి సంబంధించిన ఏర్పాట్లు పరిశీలించారు. నియోజక వర్గంలో 243 పోలింగ్ కేంద్రాలకు ఇవిఎంల పంపిణీలో అప్రమత్తంగా ఉండాలని అధికారులకు సూచించారు.

Format C-1
Declaration about Criminal Cases

(As per the Judgement dated 25th September, 2018 of Hon'ble Supreme Court in WP (Civil) No.536 of 2011 (Public Interest Foundation & Ors Vs Union of India & Anr.)

Name and address of candidate:
ADITI VIJAYALAKSHMI GAJAPATHI RAJU PUSAPATI
No. 5 Bungalow, Kusuma Gajapathi Nagar,
Cantonment, Vizianagaram-535 003.
Name of the Political party : TELUGU DESAM PARTY.
Name of the Election : Andhra Pradesh State Legislative Assembly 2024.
Name of the Constituency : 18-VIZIANAGARAM.

I, Aditi Vijayalakshmi Gajapathi Raju Pusapati a candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents:

(A) Pending Criminal Cases:

S. No	FIR No. with name and address of Police Station concerned	Case No. with name of the court	Section(s) of concerned Acts/Code involved (give No. of the Section, e.g. Section... of IPC, etc.)	Case status.
1	FIR No.5/2021 I Town, Vizianagaram.	CC/1834/2021 AJFCM Court, Vizianagaram.	Section 285, 283, 341, 332, 353 R/W. 34 IPC.	For Trial.
2	FIR No. 19/2020 I Town, Vizianagaram.	Not applicable.	151 Cr. PC Preventive Arrest.	Not applicable.

(B) Details about cases of conviction for criminal offences:

Sl.	Name of the Court & Date(s) of Order(s)	Description of offence(s) & punishment imposed	Maximum punishment imposed
	Not Applicable	Not Applicable	Not Applicable

Sd/- ADITI VIJAYALAKSHMI GAJAPATHI RAJU PUSAPATI
Telugu Desam Party MLA Contesting Candidate 2024
18-VIZIANAGARAM

అమలుకాని హామీలిచ్చే పార్టీలను నమ్మొద్దు

(మొదటిపేజీ తరువాయి)

లేవని స్పష్టం చేశారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు కూరంగి సీతారాం, మండంగి శ్రీను, మోహన్ రావు తదితర పాల్గొన్నారు.

పాలకొండ : అరుకు పార్లమెంట్ ఎన్నికల్లో సిపిఎం అభ్యర్థిగా పోటీ చేస్తున్న పాచిపెంట అప్పలనర్సను గెలిపించాలని సిపిఎం నాయకులు దావాల రమణారావు పిలుపునిచ్చారు. పాలకొండ పట్టణంలో ఇంటింటి ప్రచారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజాసమస్యలపై నిత్యం పోరాడే సిపిఎంకు ఓటు వేయాలని, ఇండియా కూటమి బలపర్చిన పాలకొండ ఎమ్మెల్యే కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించాలని కోరారు ప్రచారంలో సిపిఎం నాయకులు ఎ.సత్యనారాయ ణ, డి.దుర్గారావు, లక్ష్మి, సంతోష్, చందు చంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

సీతంపేట : మండల కేంద్రంలో సిపిఎం ప్రచారం చేపట్టింది. ఇండియా కూటమి సిపిఎం బలపర్చిన అరుకు పార్లమెంట్ అభ్యర్థి పాచిపెంట అప్పల నరసను, పాలకొండ నియోజకవర్గానికి కాంగ్రెస్ అభ్యర్థి సవర చంటిబాబును అత్యధిక మెజార్టీతో ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. పార్లమెంట్ అభ్యర్థి గుర్తు సుత్తీ, కొడవలి, నక్షత్రం ఓటు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో దుడ్డుఖల్లు సర్పంచ్ జీలకర్ర సుందరమ్మ, మండల సిపిఎం కార్యదర్శి ఎ.భాస్కరరావు, జి.శ్రీరాములు, గంగాధర్, సాంబయ్య తదితరులు పాల్గొన్నారు

మక్కువ : మండలంలోని మూనంగిలో అరకు పార్లమెంటు సిపిఎం అభ్యర్థి పాచిపెంట అప్పలనరసకు మద్దతుగా మండల సిపిఎం నాయకులు ప్రచారం

సీతంపేటలో ప్రచారం చేస్తున్న దుడ్డుఖల్లు సర్పంచి సుందరమ్మ తదితరులు

చేశారు. ఇండియా బ్లాక్ బలర్చిన సిపిఎం అభ్యర్థిని గెలిపించాలని, ఆయన గుర్తు సుత్తీ, కొడవలి, నక్షతంపై ఓటు వేయాలని అభ్యర్థించారు.

సాలూరు రూరల్.: ఇండియా వేదిక అభ్యర్థులను గెలిపించాలని సిపిఎం నాయకులు మర్రి శ్రీనివాస రావు కోరారు. మండలంలోని నారింజపాడు, ఎగువశింబి, కొత్తూరు తదితర గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా రానున్న ఎన్నికల్లో ఇండియా కూటమి తరుపున అరకు పార్లమెంటరీ స్థానానికి పోటీ చేయుచున్న పాచిపెంట అప్పలనరసకు సుత్తీ, కొడవలి, నక్షత్రం గుర్తుపై ఓటేసి గెలిపించాలని కోరారు.

వలస ఓటర్లకు గాలం

(మొదటిపేజీ తరువాయి)

నిర్వహించి వారిని రప్పించేందుకు ఏర్పాట్లు చేశారు. రవాణా ఖర్చులు కూడా ఇచ్చినట్లు తెలిసింది.

వలస ఓటర్లపైనే దృష్టి

రేగిడి: రాజాం నియోజకవర్గంలో రేగిడి, వంగర, సంతకవిటి, రాజాం మండలాల్లో 120 గ్రామ పంచాయతీలున్నాయి. టిడిపి, వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థులు వలస ఓటర్లపై దృష్టి పెట్టారు. నియోజకవర్గంలో 2,24,503 ఓటర్లుగా ఉన్నారు. వీరిలో 85 వేలకు పైగా వలస ఓటర్లు ఉన్నారని అంచనా వేస్తున్నారు. గ్రామాల్లో ఎంతమంది ఓటర్లు వలస కూలీలుగా ఉన్నారో గ్రామస్థాయి నాయకులతో చర్చలు జరిపి వారిని మే 13 నాటికి రప్పించేందుకు ప్రణాళికలు రూపొందించారు. గ్రామస్థాయిలో వలస కూలీలు ఎక్కడ ఎంతమంది ఉన్నారో కాగితాలపై రాయించుకుని వారి ఫోన్ నెంబర్లను సేకరిస్తున్నారు. వారు స్వగ్రామాలకు వచ్చేందుకు బస్సు, రైలు, ఇతర వాహనాల ఛార్జీలకు గ్రామస్థాయి నాయకులతో ఫోన్ పే ద్వారా నగదు పంపిణీ చేస్తున్నారు. విజయనగరం, శ్రీకాకుళం, విశాఖపట్నం వంటి దగ్గర ప్రాంతాల్లో ఉంటున్న వలస ఓటర్ల వద్దకు నేరుగా గ్రామ స్థాయి నాయకులే వెళ్లి వారితో మాట్లాడి నగదు పంపిణీ చేసి వస్తున్నారు. ఇటు వైసిపి, అటు టిడిపి కూటమి అభ్యర్థులు వలస ఓటర్లపైనే దృష్టి పెట్టి ఎత్తుకు పై ఎత్తు వేసి వారిని రప్పించి తమ మెజార్టీని నిరూపించుకునేందుకు తంటాలు పడుతున్నారు. వీరికి తోడు గ్రామాల్లో మైనారిటీ, కూలీల ఓటర్లకు నగదు ఇచ్చి ప్రసన్నం చేస్తున్నారు. ముఖ్యంగా నియోజకవర్గంలో వలస కూలీలే గెలుపునకు కీలకంగా మారడంతో వైసిపి, టిడిపి నేతలు మల్లా గుల్లాలు పడుతున్నారు.

FORMAT -C-1.

Declaration about Criminal Cases.

As per the Judgment dated 25th September, 2018 of Honorable Supreme Court in W.P (Civil) No. 536 of 2011(Public Interest Foundation & Others V/S Union of India & anr) Name and address of the Candidate

V.S.K. KRISHNA.RANGA RAO, RAO
S/O Late RVGK Ranga Rao, H-NO:13-207,
The Palace, BOBBILI, VIZIANAGARAM DISTRICT.

Name of political party: TELUGU DESAM PARTY

Name of Election: ANDHRA PRADESH STATE LEGISLATIVE ASSEMBLY-2024 (GENERAL)

***Name of Constituency: No-14,Bobbili**

I, VSK Krishna Ranaga Rao Ravu, a candidate for the abovementioned election, declare for public information the following details about my criminal antecedents:

(A) Pending criminal cases

Sl. No.	Name of Court	Case No. and dated	Status of case(s)	Section(s) of Acts concerned and brief description of offence(s)
1)	Additional Judicial First-class Magistrate Bobbili	Crime No. 101/2024 of Bobbili Police Station DATED 21-03-2024.	Charge sheet not yet filed	Section 188 IPC on 20-03-2024 conducted a rally as disobedience to order promulgated by a public servant and to promote a candidate's election without any organization which violates election code of conduct

(B) Details about cases of conviction for criminal offences

Sl. No.	Name of Court & date(s) of order(s)	Description of offence(s) & punishment imposed	Maximum punishment imposed
	NOT APPLICABLE	NOT APPLICABLE	NOT APPLICABLE

Sd/- R.V.S.K.K. RANGA RAO.
TDP MLA CONTESTING CANDIDATE, BOBBILI.
A.P. STATE LEGISLATIVE ASSEMBLY-2024.

FORMAT C-1

(for Candidate to Publish in Newspapers, TV)

DECLARATION ABOUT CRIMINAL CASES

(As per the Judgement Dated 25th September Court in WP (Civil) No. 536 of 2011 (Public Interest & Ors. Vs. Union of India)

Name and address of Candidate : **APPALANARASA PACHIPENTA**
S/o.(Late) APPALASWAMY, Aged 41years,
BONDAM Village, PANCHAYATH Post,
ARAKUVALLEY Mandal, Pin code:531149
and Resident of GUDIVADA, PADERU Mandal,
ALLURI SITHARAMRAJU
Dist., Andhra Pradesh State 531024

Name of the Political Party : **COMMUNIST PARTY OF INDIA (MARXIST) CPI(M)**
Name of Election : **PARLIAMENTARY CONSTITUENCY**
Name of Constituency : **01-ARAKU (ST)**

I APPALANARASA PACHIPENTA S/o.(Late) APPALASWAMY, Aged 41years, **BONDAM** village, **PANCHAYATH** and Post, **ARAKUVALLEY** Mandal, Pin code:531149 and Resident of **GUDIVADA**, **PADERU** Mandal, **ALLURI SITHARAMRAJU** Dist., Andhra Pradesh State 531024 a candidate for the above mentioned election, declare for public information the following details about my Criminal antecedents:

Sl. No	Pending Criminal Cases			Details about cases of Conviction for criminal offences	
	Name of Court	Case No and status of case	Section(s) of Acts concerned and brief description of offence(s)	Nameof Court & date (s) of order(s)	Description of offence(s) & punishment imposed
1.	JFCM Court Paderu	FIR No. Cr. No.03/2022 of Pederu Police Station, and case no. 168/2022 of JFCM Court Pederu	U/s.186,269, 270,283,34, 341,353 IPC, 3-EDA,51(b) -DMA-2005 Participate In Dharna & Rally	Not Applicable	Not Applicable
2.	JFCM Court Paderu	FIR No. Cr. No.186/2021 of Pederu Police Station	U/s.143, 145,149, 186,341, 353 IPC, 3-EDA, 51(4)-DMA-2005 Participate In Dharna & Rally	Not Applicable	Not Applicable
3.	JFCM Court Paderu	FIR No. Cr. No.162/2021 of Pederu Police Station	U/s.188, 34. 341, 447 IPC 3 EDA,51(b)- DMA-2005 Participate In Dharna & Rally	Not Applicable	Not Applicable

**In the case of election to Council of States mention the Election Concerned in place of Name of Constituency.*

APPALANARASA PACHIPENTA S/o.(Late) APPALASWAMY,
01-ARAKU (ST) PARLIAMENTARY CONSTITUENCY CANDIDATE

బోయ, వాల్మీకులను ఎస్‌టి జాబితాలో చేర్చే తీర్మాన కాపీలను దగ్ధం చేస్తున్న రమణ

నామినేషన్ సందర్భంగా నిర్వహించిన ర్యాలీలో అభివాదం చేస్తున్న సిపిఎం ఎమ్మెల్యే అభ్యర్థి మండంగి రమణ

గిరిజనోద్యమ సారథి.. రమణ

- ఆదివాసీల పక్షాన అలుపెరుగని పోరాటం
- సమస్యల పరిష్కారానికి అహర్నిశలు కృషి చేస్తున్న కురుపాం సిపిఎం అభ్యర్థి మండంగి

ప్రజాశక్తి - గుమ్మలక్ష్మీపురం

1994లో సిపిఎంలో చేరిన నాటి నుంచి నేటి వరకు గిరిజనుల పక్షాన ఉంటూ వారి సమస్యలపై ఎన్నో పోరాటాలు, ఉద్యమాలు చేశారు. అప్పటి సిపిఎం నాయకులు కీర్తిశేషులు పత్తిక హరిచంద్రుడు గిరిజనుల పక్షాన చేస్తున్న ఉద్యమాలు , పోరాటాలకు రమణ ఆకర్షితుడై సిపిఎంలో చేరారు. మంచి మనిషిగా, ప్రజా సేవకుడుగా మన్యం ప్రాంతంలో రమణ గుర్తింపు తెచ్చుకున్నారు. గిరిజనులకు కష్టమొస్తే పగలైనా రాత్రయినా అండగా ఉంటూ వారి సమస్యలను పరిష్కరించడంలో ముందుంటున్నారు. గిరిజనుల హక్కులు, చట్టాలు, పోడు పట్టాలు, గిరిజన యువతకు ఉద్యోగ ఉపాధి కల్పన, గ్రామంలో తాగునీరు, రోడ్లు, వైద్యం వంటి మౌలిక వసతుల కల్పన కోసం సిపిఎం, గిరిజన సంఘం ఆధ్వర్యంలో కృషి చేశారు. ఏజెన్సీలో నూటికి నూరుశాతం ఉద్యోగాలు గిరిజనులకే కేటాయించాలని, జిఒ నెంబర్ 3ను పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ జరిగిన మన్యం బంద్‌లో రమణ పాల్గొన్నారు. బోయ, వాల్మీకిలను ఎస్టీ జాబితాలో చేర్చుతామని రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో చేసిన తీర్మానాన్ని వ్యతిరేకిస్తూ గిరిజనులతో కలిసి పెద్దఎత్తున ఆందోళన చేపట్టారు. గిరిజన రిజర్వేషన్లకు నష్టం కలిగించే జిఒ కాపీలను దగ్ధం చేసి నిరసన తెలిపారు. గిరిజనులు పండించే అటవీ ఉత్పత్తులకు గిట్టుబాటు ధర కల్పించాలని, జిసిసి నేరుగా కొనుగోలు చేయాలని గుమ్మలక్ష్మీపురం గిరిజన సహకార సంస్థ కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టారు. నాన్ షెడ్యూల్ గ్రామాలను ఏజెన్సీలో చేర్చాలని, మారుమూల గిరిజన గ్రామాలకు రోడ్లు నిర్మించాలని, జీడి పంట నష్టపరిహారం గిరిజన రైతులకు చెల్లించాలని, చెడిపోయిన చెక్ డ్యాములకు మరమ్మతులు చేపట్టి సాగునీరు అందించాలని డిమాండ్ చేస్తూ గుమ్మలక్ష్మీపురం తాహాశీల్దార్ కార్యాలయం ఎదుట గిరిజనులతో కలిసి ఆందోళన చేపట్టారు. అంగన్వాడీలు తమ సమస్యలపై పోరాడుతున్న సందర్భంలో వారికి మద్దతుగా ఉంటూ సమ్మెలో పాల్గొన్నారు. ఆశాకార్యకర్తల ఉద్యమాల్లో భాగస్వాములయ్యారు. సవర భాష వాలంటీర్లను కొనసాగించాలని, బకాయి వేతనాలు చెల్లించాలని వారికి సంఘీభావంగా గిరిజన సంఘం ఆధ్వర్యంలో ఐటిడిఎ ఎదుట ఆందోళన చేపట్టి సమస్య పరిష్కారానికి కొంతవరకు కృషి చేశారు.

> గిరిజన హక్కుల సాధన, చట్టాల రక్షణ, సమస్యల పరిష్కారానికి జరిగిన పోరాటాల్లో సిపిఎం కురుపాం నియోజకవర్గ అభ్యర్థి మండంగి రమణ ముఖ్యపాత్ర వహించారు. రమణ సిపిఎంలో సాధారణ కార్యకర్త నుంచి గిరిజన సంఘం నాయకుడిగా అనేక గిరిజన సమస్యలపై జరిగిన అనేక పోరాటాల్లో పాల్గొన్నారు. ఆయన ఇంటి పేరు మండంగి అయినా సిపిఎం రమణగానే అందరూ పిలుస్తారు.

జిఒ 3ను పునరుద్ధరించాలని చేపట్టిన మన్యం బంద్‌లో పాల్గొన్న సిపిఎం ఎమ్మెల్యే అభ్యర్థి మండంగి రమణ(ఫైల్)

సమస్యల పరిష్కారంలో దొందూ దొందే

ప్రజాశక్తి - నెల్లిమర్ల

అధికార వైసిపి, ప్రతిపక్ష టిడిపిలు దొందూ దొందే అన్న చందంగా వ్యవహరిస్తున్నాయి. దశాబ్ద కాలంలో రెండు పార్టీలూ ప్రజాసమస్యలను పట్టించుకోలేదన్న చర్చ జరుగుతోంది. ఈ రెండు పార్టీలూ ఎన్నికల వేల మాత్రమే అధికార, ప్రతి పక్షంగా వ్యవహరించి ఎన్నికలు ముగిశాక బాయి బాయిగా చెట్టాపట్టాలు వేసుకుని అన్నిరంగాల్లో నీకింత నాకింత తీరుగా ఉన్నాయని పలువురు ఆరోపిస్తున్నారు. ముఖ్యంగా నెల్లిమర్ల, జరజాపుపేట మేజర్ పంచాయతీలను నగర పంచాయతీగా మార్చిన వేల అప్పట్లో రెండు గ్రామాల ప్రజలు వ్యతిరేకించగా అప్పటి ఉద్యమానికి ప్రతి పక్షంలో టిడిపి సహకరించి తీరా అధికారం చేపట్టాక ఏవేఓ కారణాలు చూపి నగర పంచాయతీగా కొనసాగించింది. నగర పంచాయతీ పాలక వర్గం ఎన్నికల్లో కూడా వీరిరువురూ బాయి బాయి అన్న విధంగా సహకరించుకున్న సందర్భాలు ఉన్నాయి. అప్పటి నుంచి ఈ రెండు పార్టీలు భూ అక్రమాలు, మైనింగ్, సాండ్ మాఫీయాలో ఒకరికి ఒకరు పరోక్షంగా సహకరించుకుంటున్నారని చర్చ నడుస్తోంది. ప్రభుత్వ భూముల అక్రమాలపై ప్రతిపక్ష టిడిపి కనీసం నోరు విప్పకపోవడం వారు కూడా ఆయా అక్రమాల్లో ఉన్నట్లు తెలుస్తోంది.

వైసిపి ప్రభుత్వం 1400మంది పేదలకు ఇళ్ల పట్టాలు ఇచ్చి స్థలం చూపించకుండా చేతులు దులుపుకున్నా ఏదో మొక్కు బడిగా టిడిపి అడిగి ఊరుకోవడం తప్ప క్షేత్ర స్థాయిలో పేదలను పట్టించుకున్న పాపాన పోలేదు. స్థానిక జ్యూట్ మిల్ కార్మికులు, రిటైర్డు కార్మికులు సమస్యలపై ఏనాడూ ప్రతిపక్ష టిడిపి స్పందించలేదని ప్రజలు వాపోతున్నారు. ప్రస్తుతం ఎన్నికలు జరుగుతున్న వేల స్థానిక సమస్యలు ప్రస్తావించకుండా అధికార వైసిపి అక్రమాలు కూడా ప్రశ్నించలేదని ఎన్నికల వరకే తాము అదికార, ప్రతిపక్షం తరువాత ప్రజలేమనుకున్నా తాము మాత్రం బాయి బాయి గా ఉంటామని చోటా నాయకులు బహిరంగంగానే చెబుతున్నారు. అయితే ఈ సారి నియోజకవర్గంలో టిడిపికి కాకుండా జనసేనకు టిక్కెట్టు ఇవ్వడంతో ఈ వ్యవహారం మరోసారి తెరపైకి వచ్చింది. టిడిపి, వైసిపి అయితే కుమ్మక్కు రాజకీయాలు చేసేవారు కానీ జనసేనతో అది సాధ్యమవుతుందా అని చర్చించుకుంటున్నారు.

ప్రజాశక్తి
www.prajasakti.com
విజయనగరం-మన్యం
శుక్రవారం
10 మే 2024

ఎన్నికల బరి.. తగ్గేదేలే మరి

- పోటీలో ఉద్దండులు
- యువతకూ అవకాశమిచ్చిన పార్టీలు
- కొన్నిచోట్ల జూనియర్, సీనియర్ల మధ్య పోటీ

> జిల్లాలో ఎన్నికల వేడి తారా స్థాయికి చేరింది. ప్రచారానికి రెండు రోజులే సమయం ఉండటంతో అభ్యర్థులు సర్వశక్తులూ ఒడ్డుతున్నారు. ప్రతిచోటా హోరాహోరీ తప్పదన్న పరిస్థితి నెలకొనడంతో ఒక్క నిమిషాన్నీ అభ్యర్థులు వృథా చేయడం లేదు. గెలుపోటములను ప్రభావితం చేసే ఏ ఒక్క అవకాశాన్నీ వదులుకోవడం లేదు. అయితే కొన్ని చోట్ల ఉద్దండులు బరిలో దిగితే, మరికొన్ని నియోజకవర్గాల్లో యువ అభ్యర్థులు పోటీలో ఉన్నారు. సీనియర్, జూనియర్ అనే తేడా లేకుండా అందరూ మండుటెండలో ఓట్ల కోసం నానా పాట్లు పడుతున్నారు.

ప్రజాశక్తి-విజయనగరంకోట

జిల్లాలో ఈసారి సార్వత్రిక ఎన్నికలు అత్యంత ప్రాధాన్యత సంతరించుకున్నాయి. ఉద్దండులతో సహా యువ అభ్యర్థులు హోరాహోరీగా తలపడుతున్నారు. కొన్నిచోట్ల ఉద్దండుల మధ్య సమరం సాగుతుంటే, ఇంకొన్ని చోట్ల సీనియర్లు, యువ అభ్యర్థుల మధ్య గట్టి పోటీ నెలకొంది. రాష్ట్రంలో విజయనగరం జిల్లాకు ఒక ప్రత్యేకమైన స్థానం ఉంది. రాజకీయ ఉద్దండులు నిలయంగా ఉన్న ఈ జిల్లాలో కేంద్ర మంత్రులు, రాష్ట్ర మంత్రులుగా పని చేసిన అనుభవాలతో ఈసారి ఎన్నికల్లో వ్యూహం రచిస్తున్నారు. నాలుగైదు సార్లు విజయం సాధించిన వారితోపాటు కొత్తగా తొలిసారి బరిలో దిగిన అభ్యర్థులూ ఉమ్మడి జిల్లాలో ఉన్నారు.

ఉమ్మడి జిల్లాలో 11 స్థానాల్లో 106 మంది పోటీ

ఉమ్మడి విజయనగరం జిల్లాలో 11 అసెంబ్లీ స్థానాల్లో 106 మంది వివిధ పార్టీల నుంచి బరిలోకి ఉన్నారు. విజయనగరం జిల్లా పరిదిలోని విజయనగరం, రాజాం, చీపురుపల్లి బొబ్బిలి, గజపతినగరం, నెల్లిమర్ల, శృంగవరపుకోట.. ఈ ఏడు నియోజకవర్గాల్లో 77 మంది బరిలో ఉన్నారు. పార్వతీపురం మన్యం జిల్లాలో పార్వతీపురం, సాలూరు, కురుపాం, పాలకొండ ఈ నాలుగు నియోజకవర్గాల్లో 29 మంది పోటీ పడుతున్నారు.

విజయన'గరం గరం'

విజయనగరం జిల్లా కేంద్రంలో ఎన్నికలు రసవత్తరంగా సాగున్నాయి. వైసిపి నుంచి డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి, టిడిపి నుంచి కేంద్ర మాజీ మంత్రి అశోక్ కుమార్తె పూసపాటి అదితి గజపతిరాజు, కాంగ్రెస్ నుంచి సుంకరి సతీష్‌కుమార్, స్వతంత్ర అభ్యర్థిగా మాజీ ఎమ్మెల్యే మీసాల గీత బరిలో ఉన్నారు. వీరభద్రస్వామి 2004లో ఇండిపెండెంట్‌గా, 2019లో వైసిపి నుంచి విజయం సాధించారు. 2014లో టిడిపి అభ్యర్థిగా బరిలోకి దిగిన మీసాల గీత గెలుపొందారు. ఈసారి ఆమె స్వతంత్ర అభ్యర్థిగా బరిలో దిగారు. టిడిపి, వైసిపి మధ్య హోరాహోరీగా ప్రచారం సాగుతోంది. కాంగ్రెస్ అభ్యర్థి కూడా గట్టి పోటీనిస్తున్నారు.

చీపురుపల్లిలో ఉద్దండుల పోటీ

చీపురుపల్లి నియోజకవర్గ బరిలో ఉద్దండులు పోటీ చేస్తుండటంతో రాష్ట్ర వ్యాప్తంగా సర్వత్రా ఆసక్తి నెలకొంది. వైసిపి నుంచి మంత్రి బొత్స సత్యనారాయణ, టిడిపి నుంచి మాజీ మంత్రి కిమిడి కళా వెంకటరావు పోటీ పడుతున్నారు. కళావెంకటరావు టిడిపి నుంచి ఇప్పటి వరకూ ఐదుసార్లు విజయం సాధించారు. బొత్స సత్యనారాయణ కాంగ్రెస్ పార్టీ తరుపున ఒకసారి ఎమ్‌పిగా, చీపురుపల్లి నియోజకవర్గం నుంచి రెండు సార్లు ఎమ్మెల్యేగా, వైసిపి నుంచి ఒక సారి అదే నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా విజయం సాధించి మంత్రిగా పనిచేశారు. వీరిద్దరూ ఇప్పుడు బరిలో ఉండటంతో తీవ్రమైన పోటీ నెలకొంది.

'కోట' ఎవరిది?

జిల్లా మహిళా నాయకుల్లో సీనియర్‌గా గుర్తింపు పొందిన కోళ్ల లలితకుమారి టిడిపి కూటమి తరుపున బరిలో ఉన్నారు. తన తాత కోళ్ల అప్పలనాయుడు వారసత్వాన్ని పుణికి పుచ్చుకుని ఆమె రాజకీయాల్లోకి వచ్చారు. ఇప్పటికే రెండుసార్లు ఎమ్మెల్యేగా ఆమె టిడిపి నుంచి విజయం సాధించారు. ఆమెపై ప్రస్తుత ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావుతో పోటీపడుతున్నారు. వీరిద్దరూ 2019లో ఒకసారి పోటీ పడగా శ్రీనివాసరావు విజయం సాధించారు. ఇప్పుడు రెండోసారి పోటీ పడుతున్నారు. ఇక్కడ కాంగ్రెస్ అభ్యర్థిగా డాక్టర్ గేదెల తిరుపతి బరిలో ఉండి వీరికి ధీటుగా ప్రచారం చేస్తున్నారు.

'రాజా'ం ఎవరు?

రాజాం నియోజకవర్గంలో మాజీ మంత్రి కోండ్రు మురళీ టిడిపి కూటమి తరుపున బరిలో ఉన్నారు. ఈయన 2004, 2009లో కాంగ్రెస్ తరుపున విజయం సాధించి మంత్రిగా పనిచేశారు. ఆయనపై మాజీ ఎమ్మెల్యే తలే భద్రయ్య కుమారుడు డాక్టర్ తలే రాజేష్ వైసిపి తరుపున బరిలో దిగారు. ఈయనకు ఇదే తొలిసారి ఎన్నిక కావడంతో పెద్ద ఎత్తున ప్రచారం చేస్తున్నారు. కోండ్రు మురళీ సీనియర్ కావడంతో వ్యూహంగా ముందుకు వెళుతున్నారు. ఇక్కడ ప్రధాన పార్టీలు వైసిపి, టిడిపి మధ్యనే గట్టి పోటీ ఉండగా కాంగ్రెస్ తరుపున కంబాల రాజవర్ధన బరిలో ఉన్నారు.

బొబ్బిలిలో రాజకీయ యుద్ధం

బొబ్బిలిలో వైసిపి, టిడిపి మధ్య గట్టి పోటీ నెలకొంది. వైసిపి నుంచి ప్రస్తుత ఎమ్మెల్యే, సీనియర్ నాయకులు శంబంగి వెంకట చినప్పలనాయుడు, టిడిపి నుంచి బేబినాయన బరిలో ఉన్నారు. అప్పలనాయుడు నాలుగు సార్లు ఎమ్మెల్యేగా విజయం సాధించారు. ఇప్పుడు ఐదోసారి కూడా విజయం సాధించాలని భావిస్తున్నారు. ఈయనకు పోటీగా గతంలో మున్సిపల్ చైర్మన్‌గా పనిచేసిన బేబినాయన పెద్ద ఎత్తున ప్రచారం చేస్తున్నారు. వీరిద్దరి మధ్య కాంగ్రెస్ నుంచి మరిపి విద్యాసాగర్ పోటీ పడుతున్నారు.

గజపతినగరంలో రసవత్తరం

గజపతినగరం రాజకీయాల్లో బొత్స కుటుంబం కీలకంగా వ్యవహరిస్తోంది. ఇక్కడ బొత్స అప్పలనర్సయ్య రెండు సార్లు ఎమ్మెల్యేగా విజయం సాధించి హ్యాట్రిక్ కొట్టేందుకు తహతహలాడు తున్నారు. టిడిపి కూటమి నుంచి కొండపల్లి శ్రీనివాస్ బరిలోకి దిగారు. శ్రీనివాస్ చిన్నాన్న కొండపల్లి అప్పలనాయుడు అదే నియోజకవర్గంలో టిడిపి నుంచి 2014లో విజయం సాధించారు. ఆ స్ఫూర్తితో కొండపల్లి శ్రీనివాస్ తొలిసారి కూటమి తరుపున ఎమ్మెల్యే అభ్యర్థిగా బరిలో నిలిచారు. ప్రత్యక్ష రాజకీయాలు కొత్త అయినప్పటికీ తనదైన శైలిలో ప్రచారం చేస్తున్నారు. ఇక్కడ కాంగ్రెస్ తరుపున డోల శ్రీనివాస్ వీరితో పోటీ పడుతున్నారు.

నెల్లిమర్లలో గెలుపెవరిది?

నెల్లిమర్ల నియోజకవర్గంలో సిట్టింగ్ ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు వైసిపి నుంచి బరిలో ఉన్నారు. ఈయన రెండు సార్లు ఎమ్మెల్యేగా విజయం సాధించారు. జనసేన తరుపు నుంచి లోకం నాగమాధవి బరిలో ఉన్నారు. ఆమె 2019లో ఒకసారి పోటీ పడి ఓటమి చెందారు. తాజాగా వీరిద్దరూ రెండోసారి పోటీ పడుతున్నారు. కూటమి అభ్యర్థి కావడంతో ఆయనకు గట్టి పోటీ ఇస్తోంది. ఇదే నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థిగా సరగడ రమేష్‌కుమార్ తనదైన శైలిలో ప్రచారం చేస్తున్నారు.

పార్వతీపురం.. గట్టి సమరం

పార్వతీపురం మన్యం జిల్లాలో టిడిపి కూటమి అభ్యర్థిగా బోనెల విజయచంద్ర బరిలో దిగుతున్నారు. ఈయన మొదటి సారి ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్నారు. ఈయనపై వైసిపి నుంచి ప్రస్తుత ఎమ్మెల్యే అలజంగి జోగారావు పోటీ పడుతున్నారు. వీరిద్దరి మధ్య గట్టి పోటీ నెలకొందని స్థానికులు చెబుతున్నారు. వీరితో పాటు కాంగ్రెస్ తరుపున బత్తిన మోహన్‌రావు కూడా పోటీ పడుతున్నారు.

కురుపాంలో త్రిముఖ పోటీ

కురుపాం నియోజకవర్గంలో ఇప్పటికే రెండుసార్లు వైసిపి ఎమ్మెల్యేగా విజయం సాధించి డిప్యూటీ సిఎంగా పనిచేసిన పుష్పశ్రీవాణి మూడోసారి పోటీలో ఉన్నారు. టిడిపి అభ్యర్థిగా తోయక జగదీశ్వరి తొలిసారి ఎమ్మెల్యే బరిలో నిలిచారు. వీరిద్దరితో పాటు మరో బలమైన అభ్యర్థిగా సిపిఎం నుంచి మండంగి రమణ పోటీలో ఉన్నారు. దీంతో ఇక్కడ త్రిముఖ పోటీ నెలకొంది.

సాలూరులో హేమాహేమీలు

సాలూరు నియోజకవర్గంలో డిప్యూటీ సిఎం రాజన్నదొర వైసిపి నుంచి మరోసారి బరిలోకి దిగుతున్నారు. ఈయన ఇప్పటికే నాలుగు సార్లు విజయం సాధించారు. ఇప్పుడు ఐదోసారి కూడా విజయం సాధించేందుకు సన్నాహాలు చేస్తున్నారు. ఈయనపై కూటమి నుంచి సీనియర్ మహిళా నాయకులు గుమ్మిడి సంధ్యారాణి పోటీ పడుతున్నారు. ఈమె కూడా గతంలో ఎమ్మెల్సీగా పనిచేశారు. వీరిద్దరూ సుదీర్ఘ కాలం నుంచి రాజకీయాల్లో ఉండటంతో వీరిద్దరి మధ్య గట్టిపోటీ ఉన్నట్లు తెలుస్తోంది. ఇక్కడ నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా మువ్వల పుష్పారావు బరిలో ఉన్నారు.

పాలకొండలో పోటాపోటీ

పాలకొండలో ద్విముఖ పోటీ నెలకొంది. ఇక్కడ ప్రస్తుత ఎమ్మెల్యే కళావతి వైసిపి తరుపున మరోసారి బరిలో నిలిచి హ్యాట్రిక్ కొట్టాలని చూస్తున్నారు. ఆమెకు పోటీగా జనసేన నుంచి నిమ్మక జయకృష్ణ బరిలో దిగారు. కళావతి ఇప్పటికే ఆ నియోజకవర్గం నుంచి రెండు సార్లు విజయం సాధించారు. ఆమె చేతిలో రెండు సార్లూ నిమ్మక జయకృష్ణ ఓటమి చెందారు. మూడోసారి విజయం సాధించాలని ఆమె, ఈసారైనా విజయం సాధించాలని జయకృష్ణ విస్తృత ప్రచారం చేస్తున్నారు. ఈ నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థి సవర చంటిబాబు బరిలో ఉన్నారు.

రాజకీయాల వేదిక రచ్చబండ

ప్రజాశక్తి - కురుపాం

అసెంబ్లీ ఎన్నికలు దగ్గర పడుతున్న సమయంలో గ్రామాల్లో ఎన్నికల వేడి రాజుకుంటోంది. నలుగురు కలిస్తే చాలు ఎన్నికల ముచ్చట్లు పెడుతున్నారు. అభ్యర్థుల గెలుపు, ఓటములపై చర్చలు ముమ్మరంగా సాగుతున్నాయి. గతంలో రచ్చబండపై కూర్చొని కాలక్షేపం చేసేవాళ్లు. ఊరు సంగతులు, వ్యవసాయం ఎలా ఉంది, పిల్లలు ఎక్కడ చదువుకుంటున్నారు. విదేశాల్లో ఉండే పిల్లలు ఎంత ఎంత సంపాదిస్తున్నారు. ఆ గ్రామం నుండి పట్టణాల్లో స్థిరపడినవారు ఎలా స్థిరపడ్డారు.. ఫలానా వ్యక్తికి ఏఏ వ్యాపారాలు ఎంతెంత సంపాదించాడు.. తదితర ముచ్చట్లు పెట్టేవారు. ఎన్నికల నోటిఫికేషన్ వచ్చి నామినేష్ ప్రక్రియ ముగిసి బరిలో ఉన్న అభ్యర్థుల వివరాలు తెలియడంతో కొద్ది రోజులుగా రచ్చబండల వద్ద రాజకీయ ముచ్చట్లు ఎక్కువయ్యాయి. పోటీలో ఉన్న అభ్యర్థులపై నలుగురు కలిసిన చోట ఆసక్తికరమైన చర్చలు సాగుతున్నాయి. ఎవరు గెలుస్తారు, ఏ పార్టీ అధికారంలోకి వస్తాది తదితర అంశాలపై జోరుగా చర్చలు సాగుతున్నాయి. నియోజకవర్గంలో కురుపాం, గుమ్మలక్ష్మీపురం, జియ్యమ్మవలస, గరుగుబిల్లి, కొమరాడ మండలాలు ఉండగా 139 పంచాయతీలు ఉన్నాయి. ఈ క్రమంలో మరో మూడు రోజులు ఎన్నికలు జరగనుండడంతో రచ్చబండలు, టీ హెూటళ్ల వద్ద ఎన్నికల ముచ్చట్లు పెరిగాయి. పార్టీల మేనిఫెస్టోలపై చర్చిస్తున్నారు. ఏ పార్టీ ఎలాంటి సంక్షేమ పథకాలు ఇస్తోంది. వీళ్ల మాటలు నమ్మచ్చా అనే విషయంలో చర్చలు సాగుతున్నాయి. ఉదయం, సాయంత్రం వేళ రచ్చబండలు, హెూటళ్ల వద్ద మాటల తూటాలు పేలుతున్నాయి. కొద్ది సేపు తాము మద్దతు ఇచ్చే పార్టీల విషయంలో వాదులాట జరుగుతోంది.

తొలిసారి బరిలోకి

గుమ్మలక్ష్మీపురం : కురుపాం నియోజకవర్గంలో తొలిసారిగా గుమ్మలక్ష్మీపురం మండలం నుంచి నలుగురు గిరిజనులు ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్నారు. వీరిలో సిపిఎం అభ్యర్థిగా మండంగి రమణ, టిడిపి నుంచి తోయక జగదీశ్వరి, బిఎస్‌పి నుంచి తాడంగి మిన్నారావు, స్వతంత్ర అభ్యర్థిగా తాడంగి శ్రీహరి నాయుడు బరిలో నిలిచారు. జగదీశ్వరి ఎల్విన్‌పేట ఎంపిటిసిగా ఉండగా, రమణ చెముడుగూడ ఎంపిటిసిగా ఉన్నారు. శ్రీహరి నాయుడు సీతంపేట జిసిసి డిఎంగా పనిచేసి రిటైర్ అయ్యారు. మిన్నారావు గిరిజన రైతుగా ఉన్నారు. ఎన్నికల ప్రచారంలో టిడిపి నుంచి జగదీశ్వరి, సిపిఎం నుంచి రమణ జోరుగా కనిపిస్తున్నారు.

మక్కువలో ప్రచారం చేస్తున్న సిపిఎం నాయకులు

ప్రచార హోరు

సాలూరు పట్టణంలో చిన్నారిని ఎత్తుకుని ప్రచారం చేస్తున్న డిప్యూటీ సిఎం రాజన్నదొర

పాలకొండ.. సిపిఎం ఎమ్‌పి అభ్యర్థి అప్పలనర్సకు మద్దతుగా ప్రచారం చేస్తున్న నాయకులు

వేపాడ మండలం వావిలపాడులో టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి లలితకుమారితో కలిసి ప్రచారం చేస్తున్న విశాఖ ఎమ్‌పి అభ్యర్థి భరత్ సతీమణి తేజస్విని

విజయనగరంలో ప్రచారం చేస్తున్న టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి అదితి సోదరి విద్యావతి

ప్రచారంలో భాగంగా తాటికాయలు కొడుతున్న టిడిపి ఎమ్‌పి అభ్యర్థి కలిశెట్టి అప్పలనాయుడు

వైద్య పరీక్షలు చేస్తున్న డాక్టర్ ధరణి

46 మంది గర్భిణులకు తనిఖీలు

ప్రజాశక్తి - వేపాడ

మండల కేంద్రంలోని ప్రాథ మిక ఆరోగ్య కేంద్రంలో పిఎం, ఎన్‌డిఎ వైద్య శిబిరంలో 46 మంది గర్భిణులకు వైద్యాధికారి ఎ.ధరణి వైద్య పరీక్షలు నిర్వహిం చారు. ఈ వైద్య పరీక్షలకు 108 వాహనం ద్వారా వివిధ గ్రామాల నుంచి గర్భిణులను పిహెచ్‌సికి తరలించారు. ఈ సందర్భంగా గర్భిణులతో డాక్టర్ ఎ.ధరణి మాట్లాడుతూ పోషక పదార్థాలు క్రమం తప్పకుండా తీసుకోవాలన్నారు. గర్భిణులకు శ్రీసత్య సాయి సేవా సమితి ఆధ్వర్యంలో భోజన సదుపాయం కల్పించారు. ఈ కార్యక్రమంలో పిహెచ్‌సి సిహెచ్‌ఒ ఆంజనేయులు, సిబ్బంది, ఆరోగ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

ఏకగ్రీవంగా ఎన్నికైన బార్ అసోసియేషన్ సభ్యులు

ఏకగ్రీవంగా బార్ అసోసియేషన్ ఎన్నిక

ప్రజాశక్తి- బొబ్బిలి

బొబ్బిలి కోర్టులో గురువారం బార్ అసోసి యేషన్ ఎన్నిక ఏకగ్రీవంగా జరిగింది. బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా పి.మోహన్ మురళీ కుమార్, సెక్రటరీగా కొల్లి సింహాచలం, సహాయ కార్య దర్శిగా యు.మల్లికార్జు నరావు, ఉపాధ్యక్షులుగా మంతిన సింహాచలం, కోశాధికారిగా భోగి దాసు, స్పోర్ట్స్, కల్చలర్ కార్యదర్శిగా విల్సన్ బాబాను ఎన్నుకున్నారు. వీరితోపాటు ఐదుగురు న్యాయవాదులను ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా ఎన్నుకున్నారు. న్యాయవాదుల సమస్యల పరిష్కారానికి పని చేస్తామని నూతన కమిటీ సభ్యులు చెప్పారు.

మున్సిపల్ సిబ్బందితో మాట్లాడుతున్న కమిషనర్

సిరిమానోత్సవానికి ఆటంకం లేకుండా చర్యలు

ప్రజాశక్తి-బొబ్బిలి

గొల్లపల్లి దాడితల్లి, పాతబొబ్బిలి సరేపోలమ్మతల్లి గ్రామదేవత సిరిమానోత్సవానికి ఆటంకం కలగకుండా ఏర్పాట్లు చేయాలని మున్సిపల్ కమిషనర్ ఎల్.రామలక్ష్మి.. అధికా రులను ఆదేశించారు. పట్టణంలోని సిరి మానోత్సవం జరిగే పాత బొబ్బిలి, ఆకులపెల్లివీధి, రెడ్డికివీధి, విశ్వబ్రాహ్మణవీధి, గొల్లపల్లి, మార్కెట్ రోడ్డు, రావువారివీధి, మెయిన్ రోడ్డు ప్రాంతాల్లో పర్యటించి మున్సిపల్ అధికారులకు పలు సూచనలు చేశారు. సిరిమానోత్సవానికి ఇబ్బందులు కలగకుండా రోడ్లపై ఉన్న నిర్మాణ సామగ్రి తొలగించి గోతులను పూడ్చాలని ఆదేశించారు. రోడ్డుకు ఇరువైపులా ఉన్న ఆక్రమణలను తొలగించాలని సూచించారు. ఆమెతో టిపిఒ వరప్రసాద్, ఎఇ సురేష్, సచివాలయ ఉద్యోగులు ఉన్నారు.

సంక్షేమ పథకాల ఘనత మాదే

ప్రజాశక్తి - తెర్లాం

సంక్షేమ పథకాలు సక్రమంగా అందించిన ఘనత సిఎం జగన్‌కే దక్కుతుందని ఎమ్మెల్యే శంబంగి వెంకట చినప్పలనాయుడు తెలిపారు. మండలంలోని డి.గదబ వలస, గోపాలవలస, జగన్నాథవలస, మాదంబట వలస, కాగం, మోదుగువలస, పాములువలస, చుక్కవలస, వి.చిన్నయ్యపేట గ్రామాల్లో గురువారం ఆయన ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో అమూల్యమైన ఓటు హక్కును ఫ్యాను గుర్తుపై వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు. కార్యక్రమంలో వైసిపి మండల నాయకులు ఎం.బాబ్జీరావు, వైస్ ఎంపిపి సత్యనారాయణ, వావిలిపల్లి ఆదినారాయణ, బి.శేషగిరిరావు, జెడ్‌పిటిసి జి.రామారావు, ఎంపిటిసి, సర్పంచులు జి.వెంకట్రావు, బోను అప్పల నాయుడు, వైస్ ఎంపిపి అప్పలరాజు, మాజీ ఎంపిటిసి శివాజీరాజు, తదితరులు పాల్గొన్నారు.

వైసిపిలో చేరికలు

బొబ్బిలి : మండలంలోని పెంట గ్రామానికి చెందిన 30 కుటుంబాలు టిడిపిని వీడి వైసిపిలో చేరారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వారికి ఎమ్మెల్యే సోదరుడు శంబంగి వేణుగోపాలనాయుడు కండువాలు వేసి ఆహ్వానించారు.

తెర్లాం: ప్రచారంలో పాల్గొన్న ఎమ్మెల్యే శంబంగి

ఎన్నికల ప్రచారంలో ఎమ్‌పి బెల్లాన, ఎమ్మెల్యేలు శంబంగి, బద్దుకొండ

నెల్లిమర్ల: వర్షంలో తడుస్తూ మాట్లాడుతున్న ఎమ్‌పి, ఎమ్మెల్యే

అమకాంలో వైసిపి ప్రచారం

డెంకాడ: మండలంలోని అమకాంలో ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు గురువారం ఎన్నికల ప్రచారం నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనను గెలిపిస్తే నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తానని చెప్పారు. తనను ఎమ్మెల్యేగా, బెల్లాన చంద్రశేఖర్‌ను ఎంపిగా ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్య్రకమంలో యువ కెరటాలు జోనల్ ఇంచార్జి ఐటీ వింగ్ బడ్డుకొండ మణిదీప్ నాయుడు, బడ్డు కొండ ప్రదీప్‌నాయుడు, ఎంపిపి బంటుపల్లి వాసుదేవరావు, వైస్ ఎంపిపి పిన్నింటి తమ్మునాయుడు, సర్పంచులు, ఎంపిటిసిలు తదితరులు పాల్గొన్నారు.

మొయిదలో ఎంపి, ఎమ్మెల్యే ప్రచారం

నెల్లిమర్ల : మండలంలోని మొయిద విజయరాంపురంలో ఎంపి బెల్లాన చంద్రశేఖర్, ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పల నాయుడు, ఎమ్మెల్సీ సురేష్‌బాబు గురువారం సాయంత్రం వర్షంలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏ ప్రభుత్వాలు అమలు చేయని విధంగా వైసిపి ప్రభుత్వం సంక్షేమ పథకాలు అమలు చేస్తుంది కాబట్టి మరోసారి ఫ్యాన్ గుర్తు పై ఓటు వేసి వైసిపిని గెలిపిం చి జగన్ మోహన్ రెడ్డిని సిఎం చేయాలని అభ్యర్థించారు. ఈ ప్రచారంలో ఎంపిపి అంబళ్ల సుధారాణి, వైసిపి జిల్లా ప్రధాన కార్యదర్శి అంబళ్ల శ్రీరాములు నాయుడు, మండల పార్టీ అధ్యక్షులు చనమల్ల వెంకట రమణ, జెడ్‌పిటిసి గదల సన్యాసి నాయుడు, వైస్ ఎంపిపి పతివాడ సత్య నారాయణ, ఎస్‌సి సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి రేగాన శ్రీనివాసరావు, ఎంపిటిసి పి.సంతోష్ బాబు, నాయకులు అట్టాడ కృష్ణ దవళ లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

అయ్యనిపాత్రులు సంగం ప్రచారం

కొత్తవలస: వైసిపి అభ్యర్థుల విజయం కోసం అయ్యారక పాత్రుల సంఘం గురువారం మండలంలో పెదిరెడ్లపాలెం, పోతంపేట, రాయుడుపేట, బక్కునాయుడుపేట తదితర గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించినట్లు తెలిపారు. విశాఖ ఎమ్‌పి అభ్యర్థి బొత్స ఝాన్సీ లక్ష్మి, ఎస్‌కోట నియోజకవర్గం వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి కడుబండి శ్రీనివాస రావు విజయమే లక్ష్యంగా తామంతా ప్రచారం చేస్తున్నా మన్నారు. ప్రచారంలో రాష్ట్ర బీసీ కార్పొరేషన్ డైరెక్టర్లు పిఎస్‌ఎన్ పాత్రుడు, లెంక రామన్న పాత్రుడు, వైస్ ఎంపిపి కర్రి శ్రీను, ఎంపిటిసి లెంక వరహాలు, కొత్తవలస ప్రాంతీయ సంఘం అధ్యక్షులు పి. సూరిబాబు, లెంక వెంకన్న పాత్రుడు, బెహరా విష్ణు, పి.అప్పారావు, మాజీ వైస్ సర్పంచ్ పి.వెంకట సత్యనారాయణ, వార్డు సభ్యుడు రాజేష్, పెదిరెడ్లపాలెం నాయకులు ఎల్.వరహాలు, రమణ, రమణాజీ, ధత్తి, నాగేశ్వరరావు, అప్పలకొండపాల్గొన్నారు.

కొత్తవలస : ప్రచారం చేస్తున్న అయ్యనిపాత్రుల సంఘం నాయకులు

కూటమితోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యం

ప్రజాశక్తి - నెల్లిమర్ల

వైసిపి పాలనలో గాడి తప్పిన రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో నడిపించడానికి ఎన్‌డిఎ కూటమి అభ్యర్థులను గెలిపించాలని ఎన్‌డిఎతోనే అభివృద్ధి సాధ్యమని నెల్లిమర్ల ఉమ్మడి అభ్యర్థి లోకం నాగ మాధవి పిలుపునిచ్చారు. గురువారం ఆమె నెల్లిమర్ల నగర పంచాయతీ, సారిపల్లి, తంగుడుబిల్లి, రామతీర్థం గ్రామాల్లో టిడిపి నాయకులతో కలసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వైసిపి పాలనలో పరిపాలన గాడి తప్పి రాష్ట్రం మొత్తం చిందరవందరగా తయార య్యిందన్నారు. దీన్ని తిరిగి గాడిలో పెట్టాలంటే ఎన్‌డిఎ కూటమి బలపర్చిన అభ్యర్థులను గెలిపిం చాలని కోరారు. రాష్ట్రం పునర్నిర్మాణానికి, అభివృద్ధి జరగాలంటే అసెంబ్లీ అభ్యర్థిగా తనను గాజు గ్లాసు గుర్తు, పార్లమెంటు అభ్యర్థిగా కలిశెట్టి అప్పల నాయుడుని సైకిల్ గుర్తు పై ఓటు వేసి గెలిపిం చాలని ప్రచారంలో కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర పరిశీలకులు సువ్వాడ రవిశేఖర్, టిడిపి మండల అధ్యక్షులు కడగల ఆనంద కుమార్, టిడిపి జిల్లా అధికార ప్రతినిధి గేదెల రాజారావు, నాయకులు లెంక అప్పలనాయుడు, పోతల రాజప్పన్న, గురాన అశిరి నాయుడు, అవనాపు సత్య నారాయణ, పొడుగు కృష్ణ వేణి, నగర పంచాయతీ చైర్‌పర్సన్, జనసేన నాయకులు బంగారు సరోజినీ, బంగారు శంకర రావు, రవ్వా నాని, బంగారు భాను ప్రకాష్, జనసేన మండల అధ్యక్షుడు పతివాడ అచ్చుం నాయుడు పాల్గొన్నారు.

ప్రచారంలో పాల్గొన్న లోకం మాధవి, టిడిపి నాయకులు

ఐటిఐకి దరఖాస్తులు ఆహ్వానం

ప్రజాశక్తి - విజయనగరం కోట

ఈ ఏడాది ఆగస్టు సెషన్‌కు సంబంధించి అన్ని ప్రభుత్వ, ప్రైవేటు ఐటిఐలలో మొదటి విడత ప్రవేశానికి ఆన్‌లైన్‌లో iti.ap.gov.in వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చునని జిల్లా ఐటిఐ కళాశాల ప్రిన్సిపాల్ టివి.గిరి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. జూన్ 10 సాయంత్రం 5 గంటల వరకు దరఖాస్తు చేసుకో వడానికి అవకాశం కల్పించామన్నారు. రిజిస్ట్రేషన్ ప్రాసెస్ అయిన తర్వాత వచ్చిన యూనిక్ నెంబర్‌తో ఈ నెల 10వ తేదీ తరువాత దగ్గరలో ఉన్న గవర్నమెంట్ ఐటిఐకి ఒరిజినల్ సర్టిఫికెట్స్ తీసుకొని వెళ్లి వెరిఫికేషన్ ప్రాసెస్ కంప్లీట్ చేసుకోవాలన్నారు. అభ్యర్థి ఏ జిల్లాలో అయిన ధరఖాస్తులను పెట్టుకొనడానికి ఆప్షన్ ఉందన్నారు. లాగిన్‌లో పదోతరగతి హాల్ టికెట్ నెంబర్ టైపు చేయగానే అభ్యర్ధి వివరాలను చూపిస్తుందన్నారు. ధరఖాస్తు సబ్మిట్ చేసిన వెంటనే, జెనెరేట్ అయిన యూనిక్ నెంబర్‌తో కూడిన ప్రింటవుట్‌తో ఏదైనా జిల్లాలో గల ప్రభుత్వ ఐటిఐలో ఒరిజినల్ సర్టిఫికేట్స్‌ని వెరిఫికేషన్ అభ్యర్థులు చేయించు కోవాలన్నారు. వెరిఫికేషన్ చేసుకున్న వారు మాత్రమే కౌన్సిలింగ్‌కి అర్హులన్నారు. వెరిఫికేషన్ లేని వారికి జాబితాలో ర్యాంక్ కేటాయిం చమని చెప్పారు. వెల్డర్, ప్లంబర్‌లకు 8వ తరగతి పాసైన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చునన్నారు. మిగతా అన్ని ట్రేడ్‌లకు దరఖాస్తు చేసుకోవడానికి 10వ తరగతి పాసై ఉండాలని ఈ విషయాన్ని అభ్యర్థులు గమనించాలని కోరారు. మరిన్ని వివరాలకు 9849118075, 9849944654, 7780658035 నెంబర్లను సంప్రదించాలన్నారు.

వైసిపి పాలనలో అన్ని వర్గాలకూ నష్టం

ప్రజాశక్తి- బొబ్బిలి

వైసిపి పాలనలో అన్ని వర్గాల ప్రజలకూ నష్టం జరిగిందని మాజీమంత్రి సుజయకృష్ణ రంగారావు, టిడిపి కూటమి అభ్యర్థి బేబినాయన అన్నారు. మండలంలోని పెంట, రంగరాయపురం, పక్కిలో బేబినాయన, ముత్తావలస, కమ్మవలస, రాముడువలస, గొంగాడ వలసలో మాజీమంత్రి సుజయ నాయన గురువారం ఎన్నికల ప్రచారం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో వైసిపి అధికారంలోకి వచ్చిన తర్వాత అరాచక పాలన చేయడంతో అన్ని వర్గాల ప్రజలకు నష్టం జరుగుతుందని విమర్శించారు. కొత్త పరిశ్రమలు రాకపోవడంతో పారిశ్రామిక అభివృద్ధి కుంటు పడిందన్నారు. దీంతో నిరుద్యోగ సమస్య పెరిగి యువత తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. రానున్న ఎన్నికల్లో వైసిపి అరాచక పాలనకు ఓటుతో బుద్ధి చెప్పాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే తెంటు రాజా, జనసేన నాయకులు గిరడ అప్పలస్వామి, బాబు పాలూరి, కార్యకర్తలు, జనసైనికులు పాల్గొన్నారు.

వైసిపి పాలనకు చరమగీతం

బాడంగి : వైసిపి పాలనకు చరమగీతం పాడాలని మాజీ ఎమ్మెల్యే తెంటు లక్ష్మునాయుడు కోరారు. గురువారం మండలంలో డి.వెంకయ్యపేట, ఆనవారం, మల్లంపేట, గూడెపువలస, తదితర గ్రామాల్లో టిడిపి అభ్యర్థి బేబినాయనకు మద్దతుగా ప్రచారం చేశారు. కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు తెంటు రవిబాబు, నాయకులు పాల్గొన్నారు.

ప్రచారం చేస్తున్న బేబినాయన, తెంటు రాజా

ఎన్నికల నిర్వహణకు సర్వం సిద్ధం : కలెక్టర్

ప్రజాశక్తి - పార్వతీపురంరూరల్

సాధారణ ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు సర్వం సిద్ధం చేయాలని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి, అరకు పార్లమెంటరీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి నిశాంత్ కుమార్ అన్నారు. ప్రతి ఏర్పాటు పక్కాగా ఉండాలని స్పష్టం చేశారు. ఎన్నికల ఏర్పాట్లపై పార్వతీపురం మన్యం జిల్లా, అల్లూరి సీతారామరాజు జిల్లాల్లో గల సహాయ రిటర్నింగ్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్‌లో గురువారం సమీక్షించారు. మే 13న జరిగే పోలింగ్ కు సామగ్రి పంపిణీ, రవాణా, రూట్లు తదితర అంశాలపై దృష్టి సారించాలని సూచించారు. హింసాత్మక సంఘటనలకు తావులేకుండా ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. రాజకీయ పార్టీలు ఎన్నికల కమిషన్ నిబంధనలు తు.చ తప్పక పాటించేలా అవగాహన కల్పించాలని ఆదేశించారు. ఎన్నికల సామగ్రి పంపిణీ కేంద్రాలను ముందుగానే తనిఖీ చేసి ఎక్కడా ఎటువంటి లోటుపాట్లు లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రూట్లను తనిఖీ చేసి పక్కాగా కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేయాలన్నారు. ఓటర్లు వేచి ఉండేందుకు కుర్చీలు, షామియానా ఏర్పాటు చేయాలని, ఎండల దృష్ట్యా తగు చర్యలు చేపట్టి వీలైనంత మేర చల్లగా ఉండేలా ఏర్పాట్లకు ప్రయత్నించాలని సూచించారు. పోలింగ్ కేంద్రాల పనితీరును సెక్టార్ అధికారులు గుర్తించాలని, ఎక్కడైనా పని మందకొడిగా సాగితే వాటి వివరాలను రిటర్నింగ్ అధికారికి అందించాలని ఆదేశించారు. ఎన్నికల కమిషన్ నిబంధనలు పక్కాగా పాటించాలని ఆయన అన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద వైద్య శిబిరం నిర్వహించాలని, అవసరమైన మందులు, ఒఆర్ స్ ప్యాకెట్లు, ఐవి ఫ్లూయిడ్స్ తదితర మందులు ఉంచాలని సూచించారు. వైద్య శిబిరం వద్ద ఎఎన్ఎం, ఆశా విధుల్లో ఉండాలని ఆయన చెప్పారు. పోలింగ్ పూర్తి చేసుకుని తిరిగి వచ్చి సామగ్రి అప్పగించే సమయంలో నిర్దేశిత ఫారాలు, సామగ్రిని ఖచ్చితంగా తనిఖీ చేసి తీసుకోవాలన్నారు. స్ట్రాంగ్ రూంల్లో ఇవిఎంలను భద్రపర్చడంలో జాగ్రత్తలు వహించాలని స్పష్టం చేశారు. ప్రశాంత ఎన్నికలకు అన్ని పార్టీలు సహకరించాలని ఆయన కోరారు. వీడియో కాన్ఫరెన్స్‌లో జెసి, అరకు పార్లమెంటరీ నియోజకవర్గ సహాయ రిటర్నింగ్ అధికారి ఎస్ఎస్ శోబిక, డిఆర్ఒ జి.కేశవనాయుడు, కంట్రోల్ రూం ఇన్‌ఛార్జ్, ఎస్డిసి ఆర్ వి సూర్యనారాయణ, ఏడు నియోజక వర్గాల రిటర్నింగ్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న కలెక్టర్ నిశాంత్‌కుమార్

పాలకొండలో రోడ్‌షోలో మాట్లాడుతున్న హైపర్ ఆది

జనసేనకు మద్దతుగా హైపర్ ఆది ప్రచారం

ప్రజాశక్తి - పాలకొండ/వీరఘట్టం

స్థానిక నియోజకవర్గ జనసేన అభ్యర్థి నిమ్మక జయకృష్ణకు మద్దతుగా జబర్దస్త్ నటుడు హైపర్ ఆది పట్టణంలో గురువారం ప్రచారం నిర్వహించారు. తొలుత స్థానిక కోటదుర్గమ్మ ఆలయం నుండి యాలాం జంక్షన్ వరకు జయకృష్ణతో కలిసి భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆది మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వ హయాంలో ఇప్పటికే 7 సార్లు కరెంటు ఛార్జీలు, 3 సార్లు బస్సు ఛార్జీలు పెరగాలన్నారు. స్థానిక వైసీపీ ఎమ్మెల్యే కళావతిని సైతం విడిచిపెట్టని హైపర్ ఆది కళావతి అనే పేరులో ఉన్న కళ ఇక్కడ రోడ్లలో కానీ మనుషుల్లో కానీ లేదంటూ వ్యంగ్యాస్త్రాలు సంధించారు. అభివృద్ధి కావాలంటే జయకష్ణ, అవినీతి కావాలంటే కళావతి రెండే ఆప్షన్లు ఉన్నాయంటూ ఘాటుగా వైసిపి ప్రభుత్వాన్ని విమర్శించారు. కార్యక్రమంలో జనసేన, టిడిపి, బిజెపి నేతలు పాల్గొన్నారు. అనంతరం వీరఘట్టం ప్రధాన రహదారిలో రోడ్‌షో నిర్వహించారు.

టిడిపిలో మాజీ వైస్‌చైర్మన్ జయబాబు చేరిక

ప్రజాశక్తి -పార్వతీపురంరూరల్

పార్వతీపురం నియోజకవర్గంతో పాటు పట్టణంలో వైసిపికి చెందిన కీలక నేత బెలగాం జయప్రకాష్ నారాయణ (మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్) టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి బోనెల విజయ్‌చంద్ర ఆధ్వర్యంలో గురువారం చంద్రబాబు చేతుల మీదుగా టిడిపిలో చేరారు. ఆయనతో పాటు పలువురు ముఖ్య నేతలు చేశారు. చేరిన వారిలో వార్డు కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, పట్టణానికి చెందిన ప్రముఖ వ్యాపారస్తులు కూడా టిడిపిలో చేరారు. పట్టణంలో అనూహ్యంగా టిడిపికి లభిస్తున్న ఆదరణ వైసిపికి ఈ ఎన్నికల్లో తీవ్ర నష్టం కలిగించేలా ఉందని వైసిపి నాయకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

పాచిపెంటలో ప్రచారం చేస్తున్న వైసిపి నాయకులు

వైసిపి కార్యకర్తల జోలికొస్తే తాట తీస్తా

ఎన్నికల ప్రచారంలో డిప్యూటీ సిఎం రాజన్నదొర

ప్రజాశక్తి - సాలూరు

వైసిపి నాయకులు, కార్యకర్తలు అభిమానుల జోలికి ఎవరైనా వస్తే తాట తీస్తానని డిప్యూటీ సిఎం రాజన్నదొర హెచ్చరించారు. పట్టణంలోని11,12 వార్డుల్లో చినహరిజనపేట, గాడివీధి, క్రరి వీధుల్లో గురువారం ఆయన ఎన్నికల ప్రచారంలో నిర్వహించారు. ఇంటింటికీ తిరిగి జరిగిన అభివృద్ధి సంక్షేమ పథకాల గురించి వివరించారు. అనంతరం అక్కేన వీధి రామమందిరం వద్ద ఆయన మాట్లాడుతూ వైసిపి కార్యకర్తలను కొంతమంది టిడిపి నాయకులు బెదిరిస్తున్నట్టు తన దృష్టికి వచ్చిందని చెప్పారు. తమ కార్యకర్తలు, అభిమానుల జోలికి వస్తే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ఇంతవరకు నాలుగు సార్లు ఎన్నికల్లో పోటీ చేశానని, ఎప్పుడూ గొడవలు జరగలేదన్నారు. ప్రత్యర్థులు గొడవలు కోరుకుంటే తాను సిద్ధంగా ఉన్నానని, అయితే ప్రశాంతంగా ఎన్నికల నిర్వహణ కోరుకుంటానని చెప్పారు. కొండలు, కోనల్లో పుట్టి పెరిగిన వాడిగా తనకు భయం లేదన్నారు. ప్రతి పేద కుటుంబానికి ఏదో ఒక సంక్షేమ పథకం రూపంలో లబ్ది చేకూర్చిన ప్రభుత్వం తమదేనని చెప్పారు. కార్యక్రమంలో వైసిపి జిల్లా ప్రధాన కార్యదర్శి జర్జాపు సూరిబాబు, పట్టణ అధ్యక్షులు వంగపండు అప్పలనాయుడు, జెసిఎస్ కన్వీనర్ గిరిరఘు, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ గొర్లి జగన్మోహన్ రావు, సీనియర్ నాయకులు గొర్లి మధుసూదనరావు, కౌన్సిలర్లు లింగాల దుర్గా, ముషిడిపిల్లి సరోజిని, డిసిఎంఎస్ డైరెక్టర్ పిరిడి రామకృష్ణ, వైసిపి నాయకులు లింగాల సింహాచలం, ఎం.కృష్ణా రావు, కొల్లి వెంకటరమణ, పిఎసిఎస్ అధ్యక్షులు యర్రా దాలినాయుడు పాల్గొన్నారు.

సీతానగరం : మండలంలోని మరిపివలస, చిన్నరాయుడుపేట, తాన సీతారాంపురం, గుచ్చిమి, జోగింపేటలో వైసిపి అభ్యర్థి అలజంగి జోగారావు ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో టిడ్కో చైర్మన్ జమ్మన ప్రసన్నకుమార్, ఎంపిపి బి.రవణమ్మ, శ్రీరాములునాయుడు, జెడ్‌పిటిసి సభ్యులు ఎం.బాబ్జీ, మండల వైసిపి అధ్యక్షులు బొంగు చిట్టిరాజు, పలు గ్రామాలకు చెందిన కార్యకర్తలు పాల్గొన్నారు.

బాగువలసలో...

మండలంలోని పెదపధం పంచాయతీ బాగువలసలో గురువారం సాయంత్రం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్ పర్సన్ రెడ్డి పద్మావతి, సర్పంచ్ రెడ్డి సుకన్య ఇంటింటి కీ తిరిగి ప్రచారం నిర్వహించారు. వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థిగా రాజన్నదొర, ఎంపి అభ్యర్థి తనూజారాణికి ఫ్యాన్ గుర్తుపై ఓటు వేయాలని కోరారు. పేదలకు సంక్షేమ పథకాలు కొనసాగాలంటే రాష్ట్రంలో మళ్లీ వైసిపి ప్రభుత్వం అధికారంలోకి రావాలని చెప్పారు. రాజన్నదొర మరోసారి గెలిస్తే నియోజకవర్గం అభివృద్ధి పథంలో నడుస్తుందని పద్మావతి చెప్పారు.

పాచిపెంట : వైసిపి జిల్లా ప్రధాన కార్యదర్శి డోల బాబ్జీ, టి.గౌరీశ్వరరావు ఆధ్వర్యంలో పాచిపెంటలో ముమ్మురంగా ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి వైసిపి ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలు వివరిస్తూ ఫ్యాను గుర్తుపై ఓటు వేసి వైసిపి అభ్యర్థి పి.రాజన్న దొరను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో వైస్ ఎంపిపి మీసాల నారాయణ, మీసాల చంటి. పాచిపెంట శ్రీనివాసరావు. ఎర్రయ్య. పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

95 శాతం పోస్టల్ బ్యాలెట్ నమోదు

ప్రజాశక్తి - కురుపాం

స్థానిక మోడల్ స్కూల్లో నాలుగు రోజులుగా నిర్వహించిన పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్‌లో 2498 మంది ఉద్యోగులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నట్టు ఎన్నికల రిటర్నింగ్ అధికారి వివి రమణ తెలిపారు. నియోజవర్గం మొత్తమ్మీద 2633 మంది పోస్టల్ బ్యాలెట్ కలిగిన ఉద్యోగులుండగా పోస్టల్ బ్యాలెట్ ఉపయోగానికి చివరి రోజైన గురువారానికి 2498 మంది ఉద్యోగులు ప్రశాంత వాతావరణంలో తమ ఓటు హక్కును వినియోగించుకున్నారన్నారు. 135 ఉద్యోగులు తమ పోస్టల్ బ్యాలెట్లు వినియోగించుకోలేదన్నారు. నియోజవర్గంలో 95 శాతం మంది ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్లు వినియోగించుకున్నారని తెలిపారు.

క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు

ప్రజాశక్తి - వీరఘట్టం

గర్భిణులకు సూచనలు ఇస్తున్న డిఎంహెచ్ఒ విజయపార్వతి

గర్భిణులు క్రమం తప్పకుండా వైద్య తనిఖీలు చేసుకోవాలని జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి కె,విజయ పార్వతి గర్భిణీలకు సూచించారు. గురువారం స్థానిక పిహెచ్‌సిని ఆకస్మిక తనిఖీ చేసిన సందర్భంగా గర్భిణులతో మాట్లాడారు. వైద్య తనిఖీలతో పాటు వ్యాధి నిరోధక టీకాలు తప్పనిసరిగా వేసుకోవాలన్నారు. నొప్పులు అధికంగా ఉన్నట్లయితే అందుబాటులో ఆశా కార్యకర్తకు సమాచారమిచ్చి తద్వారా 108 సహాయంతో ప్రసవం కోసం ఆసుపత్రికి వెళ్లాలన్నారు. ఎట్టి పరిస్థితుల్లో ఇంటి వద్ద ఎలాంటి పనులు చేయకూడదన్నారు. ప్రతిరోజు పౌష్టికాహారం తీసుకోవడంతో పాటు ఐరన్ మాత్రలు తప్పనిసరిగా వాడాలన్నారు. అనంతరం రికార్డులు పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో స్థానిక వైద్యాధికారులు పి.ఉమామహేశ్వరి, ప్రదీప్, ఎడ్యుకేటర్ వై.యోగేశ్వరరెడ్డి, సూపర్వైజర్ ఒ.శాంతి కుమారి, గర్భిణులు పాల్గొన్నారు.

గర్భిణులకు వైద్య తనిఖీలు

స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గురువారం వైద్యాధికారి పి.ఉమామహేశ్వరి గర్భిణులకు వైద్య తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా బరువు, ఎత్తు, మధుమేహం, రక్తపోటు తదితరమైన వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ప్రధానమంత్రి మాతృ సురక్ష అభియాన పథకం కింద ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ ఓ శాంతికుమారి, ఎఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, గర్భిణులు పాల్గొన్నారు. దూర ప్రాంతాల నుండి వచ్చిన గర్భిణులకు సత్య సాయి నిర్వహకులు భోజన సదుపాయం కల్పించారు.

శిఖబడి పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న డిఎస్‌పి కృష్ణారావు

సమస్యాత్మక గ్రామాల్లో కట్టుదిట్టమైన చర్యలు : డిఎస్‌పి

ప్రజాశక్తి -జియ్యమ్మవలస

కురుపాం నియోజకవర్గంలో ఈనెల 13న జరుగు సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా జియ్యమ్మవలస మండలంలోని శిఖబడి, పెదబుడ్డిడిలో ఎన్నికల సమయంలో ఘర్షణలు చోటు చేసుకొనే పరిస్థితులున్నాయన్న సమాచారంతో బుధవారం పాలకొండ డిఎస్పి జివి కృష్ణారావు, ఎస్సై అనీష్ పోలింగ్ కేంద్రాలను పరిశీలించి అనంతరం గ్రామంలో కట్టుదిట్టమైన భద్రత కల్పించేందుకు అన్ని చర్యలు తీసుకున్నామని తెలిపారు. అలాగే బూత్ లెవెల్ అధికారులతో మాట్లాడి ఎన్నికల సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఉండాలంటే పరిస్థితులను ఎప్పటికప్పుడు పోలీస్ ఉన్నతాధికారులకు తెలియజేయాలని సూచించారు. కార్యక్రమంలో పోలీసు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

ఐటిఐలో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానం

ప్రజాశక్తి - గుమ్మలక్ష్మీపురం

2024 నుండి 2026 విద్యాసంవత్సరానికి గాను భద్రగిరి ఆర్ఐటిఐలో సీట్లు భర్తీ కోసం విద్యార్థుల నుంచి దరఖాస్తులు కోరుతున్నట్లు సిహెచ్ సునీల్‌కుమార్ తెలిపారు. ఎలక్ట్రికల్ 20, ఫిట్టర్ 20, మోటార్ మెకానిక్ 24, ఎలక్ట్రానిక్స్ మెకానిక్ 24, సంవత్సరం కోర్సుకు సంబంధించి కోపా 48, వెల్డర్ 40, డ్రెస్ మేకింగ్ 20 మొత్తం 196 సీట్లకు విద్యార్థులు ఈనెల 9నుంచి జూన్ 6 వరకు https//iti.ap.gov.in వెబ్సైట్లో దరఖాస్తులు చేసుకోవచ్చన్నారు. రిజిస్ట్రేషన్ చేసుకున్న తర్వాత విద్యార్థి ఒరిజినల్ సర్టిఫికెట్ తీసుకుని ఏదైనా ప్రభుత్వ ఐటిఐలో వెరిఫికేషన్ చేయించుకోవాలన్నారు. వెరిఫికేషన్ చేయించుకున్న వారికి మాత్రమే మెరిట్ లిస్ట్ జనరేట్ అవుతుందని, కౌన్సిలింగ్ అర్హత పొందుతారని తెలిపారు.

నర్సిపురంలో పోలీసుల కవాతు

పార్వతీపురంరూరల్ : మండలంలోని నర్సిపురంలో ఎస్సీ కాలనీలో గురువారం రూరల్ సిఐ రవికుమార్ ఆధ్వర్యంలో పోలీసులు కవాతు నిర్వహించారు. ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో గ్రామాల్లో శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా జరిపిన ఈ కవాతునుద్దేశించి ఆయన మాట్లాడారు. ప్రజలంతా ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా నిర్భయంగా పోలింగ్ బూతులకు వెళ్లి ఓటింగ్‌లో పాల్గొనాలన్నారు. మిమ్మల్ని ఎవరైనా బెదిరింపులకు పాల్పడిన, ప్రలోభాలకు గురిచేసిన తక్షణమే పోలీసుల సహకారం తీసుకోవాలని, అట్టి వారిపై వెంటనే ఫిర్యాదు చేయాలని కోరారు.

ఎంసిసి నిఘా బృందాలు చురుగ్గా పనిచేయాలి

- ఎన్నికలకు 48 గంటల ముందు నుంచి డ్రై డే
- 11వ తేదీ సాయంత్రం 5 గంటలతో ప్రచారం బంద్
- జిల్లా ఎన్నికల అధికారి నాగలక్ష్మి

ప్రజాశక్తి-విజయనగరం

ఎంసిసి నిఘా బృందాలైన ఎఫ్ఎస్‌టి, ఎస్ఎస్‌టిలు, ఎక్స్‌పెండిచర్ బృందాలు వాహనాల తనిఖీల్లో నగదు, మద్యం, వస్తువుల పంపిణీలపై దృష్టి పెట్టాలని జిల్లా ఎన్నికల అధికారి నాగలక్ష్మి ఆదేశించారు. ఎంసిసి బృందాలు పక్షపాత రహితంగా పని చేయాలని సూచించారు. గురువారం కలెక్టర్ నాగలక్ష్మి వెబెక్స్ ద్వారా సమావేశం నిర్వహించి పలు సూచనలు జారీ చేసారు. ఉత్సవాలు, వేడుకల, సమావేశాలపై, దృష్టి ఉంచి అక్కడ చేస్తున్న ఖర్చులను, బహుమతుల పంపిణీలపై కన్నేసి ఉంచాలన్నారు. అభ్యర్థుల ప్రచారం 11వ తేదీ సాయంత్రం 5గంటలతో ముగుస్తుందని తెలిపారు. వాహనాలన్నిటికీ 11తో అనుమ తులు ఆపి వేయాలని, 12, 13 తేదీల్లో అభ్యర్థుల వాహ నాలకు ఆర్ఒ పాస్‌లు జారీ చేస్తామని తెలిపారు.

ఎన్నికలకు 48 గంటల ముందు నుండి (11వ తేదీ నుండి 13 సాయంత్రం వరకు) మద్యం దుకాణాలు బంద్ చేయాలనీ, అక్రమ మద్యం, డబ్బు పంపిణీలపై గట్టి నిఘా ఉంచాలని తెలిపారు. నిఘా బృందాలకు మెజిస్టీరియల్ అధికారాలు ఉన్నాయని, అక్రమాలపై వెంటనే చర్యలు తీసుకోవాలని తెలిపారు. 11వతేదీ సాయంత్రం 6 గంట నుండి 144 సెక్షన్ అమలు లో ఉంటుందని తెలిపారు. సమావేశంలో ఎంసిసి నోడల్ అధికారి అరుణశ్రీ, ఖర్చుల నోడల్ అధికారి డాక్టర్ సత్య ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

స్వధార్ హోంను పరిశీలిస్తున్న సీనియర్ సివిల్ జడ్జి విజయకల్యాణి

స్వధార్ హోం సందర్శన

ప్రజాశక్తి-విజయనగరం

విటి అగ్రహారంలోని మహిళా ప్రాంగణం, ఫూల్‌బాగ్‌లోని విభిన్న సమస్యల బాధిత మహిళలకు పునరావాసం కల్పించే స్వధార్ హోమ్‌ను గురువారం సీనియర్ సివిల్ జడ్జి, న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి కె.విజయ కల్యాణి సందర్శించారు. బాధిత మహిళలకు పునరావాసం, వృత్తి విద్యకు సంబంధించిన నైపుణ్య శిక్షణ ద్వారా మహిళలకు ఉపాధి కల్పిస్తామని తెలిపారు. బాధిత మహిళలపట్ల అనుచితంగా ప్రవర్తించిన వారిపై చట్ట రీత్యా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

సమావేశంలో మాట్లాడుతున్న డిఎంహెచ్ఒ భాస్కరరావు

స్త్రీ, పురుష నిష్పత్తిలో తేడాలను తగ్గించాలి

జిల్లా వైద్యారోగ్యశాఖాధికారి భాస్కరరావు

ప్రజాశక్తి-విజయనగరం

స్త్రీపురుష నిష్పత్తిలో తేడాలను తగ్గించేందుకు కృషి చేయాలని జిల్లా వైద్యారోగ్యశాఖాధికారి డాక్టర్ ఎస్.భాస్కర్రావు కోరారు. సమాజంలో వివిధ సామాజిక రుగ్మతలు తలెత్తకుండా ఉండాలంటే, స్త్రీపురుష నిష్పత్తి సమానంగా ఉండాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. లింగస్థ గర్భ నిర్ధారణను అరికట్టాలని, వీటికి పాల్పడే స్కానింగ్ సెంటర్లపై కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లా స్థాయి, ఉప జిల్లాస్థాయి అడ్వయిజరీ కమిటీ సమావేశాలు జిల్లా వైద్యారోగ్యశాఖ కార్యాలయంలో గురువారం జరిగాయి. గర్భదారణ పూర్వ, గర్భస్థ పిండ ప్రక్రియ చట్టం 1994 అమలుపై ఈ సమావేశాల్లో చర్చించారు. గర్భస్థ పిండ పరిస్థితి, వ్యాధుల గుర్తింపు తదితర పరీక్షలకు వినియోగించవలసిన స్కానింగ్ పరికరాలను, లింగ నిర్ధారణకు వినియోగిస్తే క్రిమినల్ చర్యలు తీసుకోవాలని డిఎంఅండ్‌హెచ్ఒ ఆదేశించారు. ప్రోగ్రామ్ అధికారులు స్కానింగ్ సెంటర్లను విధిగా తనిఖీ చేయాలని సూచించారు. సమావేశంలో అదనపు డిఎంఅండ్‌హెచ్ఒ డాక్టర్ కె.రాణి, పిసిపిఎన్‌డిటి నోడల్ అధికారి డాక్టర్ అచ్చుతకుమారి, జిల్లా ఉప వైద్యారోగ్య శాఖాధికారి డాక్టర్ ఎన్.సూర్యనారాయణ, ఘోష ఆసుపత్రి స్త్రీవైద్య నిపుణులు డాక్టర్ అరుణ శుభశ్రీ, చిన్నపిల్లల వైద్య నిపుణులు డాక్టర్ ఆర్.సుజాతాదేవి, పబ్లిక్ ప్రాసిక్యూటర్ పివిఎన్ జయలక్ష్మి, నేచర్ ఎన్‌జిఒ ప్రతినిధి కృష్ణ, డెమో చిన్నతల్లి తదితరులు పాల్గొన్నారు.

గర్భిణులకు, బాలింతలకు భోజనాలు పంపిణీ

పాచిపెంట : స్థానిక పిహెచ్‌సికి వచ్చే గర్భిణులకు, బాలింతలకు సాలూరు పట్టణానికి చెందిన మామిడిపాక సన్యాసిరావు కుమారులు ఉచితంగా భోజనాన్ని పంపిణీ చేశారు. ప్రతినెలా ఒకరోజు ఏదో ఒక ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలో వివిధ ఆరోగ్యపరీక్షలకు వచ్చిన గర్భిణులు, బాలింతలకు ఇలా ఉచితంగా భోజనం పంపిణీ చేస్తున్నట్టు తెలిపారు.

అన్నదానం చేస్తున్న సన్యాసిరావు కుటుంబ సభ్యులు

పార్వతీపురంలో బైకు ర్యాలీ చేస్తున్న టిడిపి కార్యకర్తలు

టిడిపి అభ్యర్థికి మద్దతుగా ర్యాలీ

ప్రజాశక్తి - పార్వతీపురం రూరల్

ఎన్నికల తేదీ సమీపిస్తున్న వేళ పార్వతీపురం నియోజకవర్గం టిడిపి ప్రచారాన్ని ముమ్మరం చేసింది. గురువారం మండలంలోని నర్సిపురంలో మాజీ వైస్ ఎంపిపి గొట్టాపు గౌరీ వెంకటరమణ ఆధ్వర్యంలో గ్రామంలోని పలు వీధులలో పెద్ద ఎత్తున ర్యాలీలు నిర్వహించారు. ఈ ర్యాలీలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని టిడిపికి అనుకూలంగా నినాదాలు చేశారు. జమదాలలో సీనియర్ నాయకుడు గొట్టాపు వెంకట నాయుడు ఆధ్వర్యంలో జరిగిన ఇంటింటి ప్రచారంలో టిడిపి అభ్యర్థి బోనాల విజయ్ చంద్ర పాల్గొన్నారు. పార్వతీపురం పాత బస్టాండ్ నుండి వైకేయం కాలనీ వరకు టిడిపి అభిమానులు అభ్యర్థి భార్య అనూష ఆధ్వర్యంలో భారీ ఎత్తున బైక్ ర్యాలీ నిర్వహించారు.

బంగారమ్మ కాలేజీలో ఇంటింటి ప్రచారం చేస్తున్న కాంగ్రెస్ అభ్యర్థి మోహనరావు

కాంగ్రెస్ విస్తృత ప్రచారం

ప్రజాశక్తి - పార్వతీపురంరూరల్

పార్వతీపురం పట్టణంతోపాటు మండలంలోని పలు గ్రామాల్లో కాంగ్రెస్ అభ్యర్థి బత్తిన మోహన్ రావు గురువారం విస్తృత ప్రచారం చేశారు. వైకెఎం కాలనీ, నాయుడు వీధి, ఎస్సీ కాలనీ, బెలగాం మెయిన్ రోడ్, బంగారమ్మ కాలనీ, చాకలి బెలగాం, వసుంధర కాలనీ, అఫీషియల్ కాలనీలలో ప్రచారం నిర్వహించారు. మండలం పరిధిలో గల కారాడ వలస, చిన్న బొండపల్లి, పెద్ద బొండపల్లి, తదితర గ్రామాలలో ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ కార్యకర్తలతో పాటు కలయ తిరిగి హస్తం గుర్తుకు ఓటు వేయమని కోరారు. సుత్తి కొడవలికి ఓటు వేసి ఎమ్‌పి అభ్యర్థి పాచిపెంట అప్పల నరసయ్యని గెలిపించాలని కోరారు. ఈ ప్రచార కార్యక్రమంలో కాంగ్రెస్ కార్యకర్తలతో పాటు సిపిఐ, సిపిఎం కార్యకర్తలు, యూత్ కాంగ్రెస్ సభ్యులు పాల్గొన్నారు.

విజయనగరంలో ప్రచారం చేస్తున్న టిడిపి అభ్యర్థి ఆదితి విజయలక్ష్మి గజపతి

టిడిపితోనే భవిష్యత్తు

టిడిపి అభ్యర్థి అదితి విజయలక్ష్మి గజపతిరాజు

ప్రజాశక్తి-విజయనగరం కోట

టిడిపితోనే రాష్ట్ర ప్రజలకు భవిష్యత్తు ఉంటుందని విజయనగరం నియోజకవర్గం టిడిపి అభ్యర్థి పి.అదితి విజయలక్ష్మి గజపతిరాజు అన్నారు. గురువారం 42వ డివిజన్ కాళీఘాట్ కోలనీ, వుడా కోలనీ, దండుమారమ్మ ప్రాంతాల్లోనూ, మండలంలోని దుప్పాడ, అయ్యన్నపేటలో ఇంటింటి ప్రచారం చేశారు. చంద్రబాబు ప్రకటించిన బాబు సూపర్ సిక్స్ పథకాలను వివరించారు. టిడిపి అధికారంలోకి రాగానే ఉమ్మడి మ్యానిఫెస్టోలో పొందుపరచిన పథకాలను అమలు చేస్తామని, పట్టణ పరిధిలో అర్హులైన పేదలకు ఇళ్ల నిర్మాణం కోసం 2 సెంట్లు స్థలం, గ్రామ పరిధిలో అర్హులైన పేదలకు 3 సెంట్ల స్థలం మంజూరు చేస్తామని తెలిపారు. ప్రభుత్వం విద్యకు మొదటి ప్రాధాన్యం ఇస్తుందని, చదువుకునే పిల్లలకు ఎంతమంది ఉంటే అందరికీ ఒక్కొక్కరికి రూ.15వేలు అమ్మఒడి కింద ఇస్తామని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఐవిపి రాజు, పట్టణ అధ్యక్షులు ప్రసాదుల లక్ష్మీవరప్రసాద్, కార్యదర్శి గంటా పోలినాయుడు, రాష్ట్ర బిసి నాయకులు వేచలపు శ్రీనివాసరావు, కార్యాలయ కార్యదర్శి రాజేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

విద్యావతిదేవి ఇంటింటి ప్రచారం

రాజీవ్ నగర్ కాలనీలో టిడిపి అభ్యర్థి అదితి విజయలక్ష్మి సోదరి విద్యావతి దేవి ఎన్నికల ప్రచారం చేశారు. తన సోదరికి ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు.

గర్భిణుల్లో రక్తహీనత లేకుండా చర్యలు

ప్రజాశక్తి - పార్వతీపురంరూరల్

గర్భిణీల్లో రక్త హీనత, హైరిస్క్ సమస్యలు తలెత్తకుండా సమిష్టి కృషి చేయాలని జిల్లా మలేరియా అధికారి డాక్టర్ టి.జగన్ మోహనరావు సూచించారు. మండలంలోని పెదబొండపల్లి పిహెచ్‌సిని గురువారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేసి, పిఎంఎస్ఎంఎ కార్యక్రమం ద్వారా గర్భిణులకు అందజేస్తున్న వైద్య సేవలపై ఆరా తీశారు. మాతాశిశు సంరక్షణ కార్డులో ఆరోగ్య తనిఖీలు, వైద్య పరీక్షల వివరాలు పరిశీలించి నివేదికలు హెచ్చు, తగ్గులు గుర్తించిన గర్భిణుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. గర్భిణుల్లో జ్వర లక్షణాలు గుర్తిస్తే హైరిస్క్‌గా పరిగణించి సత్వరమే సమాచారం ఇవ్వాలన్నారు. డీహైడ్రేషన్‌కు గురికాకుండా ఎక్కువగా నీరు, ద్రవరూప ఆహారాన్ని తీసుకోవాలని గర్భిణులకు సూచించారు. అనంతరం ఆయన ల్యాబ్ రికార్డులు తనిఖీ చేసి ప్రతిరోజూ నిర్వహిస్తున్న జ్వర నిర్ధారణ పరీక్షలు, నివేదికల వివరాలపై ఆరా తీశారు. క్షేత్ర స్థాయిలో సేకరించిన రక్తపూతల స్లైడ్స్‌ను సత్వరమే పరీక్షించి నివేదికలు తెలియజేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో వైద్యాధికారులు డాక్టర్ అనూష, డాక్టర్ ధరణి, డిపిహెచ్ఎన్ఒ ఉషారాణి, సూపర్ వైజర్లు వెంకట నాయుడు, జయలక్ష్మి, పార్వతి, వైద్య సిబ్బంది ఉన్నారు.

సీతంపేటలో వైసిపి ప్రచారం

సీతంపేట: సీతంపేట సచివాలయం 1, సచివాలయం 2లో ఎమ్మెల్యే విశ్వాసరాయి కళావతి తనను గెలిపించాలని కోరుతూ వైసిపి నాయకులతో కలిసి గురువారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమలో ఎంపిపి ఆదినారాయణ, ఎఎంసి చైర్మన్ మోహన్‌రావు, సర్పంచ్‌లు కళావతి, ఆదిలక్ష్మి, వైస్ ఎంపిపి సరస్వతి తదితరులు పాల్గొన్నారు.

మక్కువ : మండలంలోని పెద్దవలస. మక్కువలో వైసిపి నాయకులు ఎన్నికల ప్రచారం చేపట్టారు. వైసిపి మండల నాయకులు మావుడి రంగునాయుడు ఆధ్వర్యంలో జరిగిన ప్రచారంలో రాజన్నదొరను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు పాల్గొన్నారు.